మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక




Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 05 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | బుధవారం 5 ఫిబ్రవరి 2025 | వెల : 2-00



# వ్యాపారులపై వేధింపులు వద్దు

**పన్ను ఎగవేతలు ఉండొద్దు..**

**రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1.02 లక్షల కోట్లు**

**సరికొత్త విధానాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచాలి**

**అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం**



స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్ధవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ లక్ష్యాలతో రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావని...వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ....ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని - మిగతా3లో



## నిర్మాణంలో ఆగిపోయిన ఇళ్ళకు బిల్లులు చెల్లిస్తాం

**లక్ష్మీ నరసింహ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం మీడియాతో గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారధి**

స్వర్ణసాగరం ఆగిరపల్లి

ఆగిరపల్లి మండలం ఆగిరపల్లి గ్రామంలో వేంచి ఉన్న శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి రథ సప్తమి ఉత్సవాలకు మంగళవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజింత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికిన - మిగతా3లో

# ఉగాది నుంచి పీ4 విధానం అమలు



స్వర్ణసాగరం అమరావ

పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు - మిగతా3లో



## తిరుమలలో వైభవంగా రథసప్తమి

**సూర్యప్రభవాహనంపై శ్రీ మన్నారాయణుడి అభయం**


స్వర్ణసాగరం తిరుమల

సూర్య జయంతిని పురస్కరించుకుని మంగళవారంనాడు తిరుమలలో రథసప్తమి ఉత్సవాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఒకే రోజున శ్రీమలయప్ప స్వామివారు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై అనుగ్రహించడం విశేషం. ఈ కారణంగా ఈ ఉత్సవాన్ని అర్ధ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. రథసప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీ.శ 1564 నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. సూర్యప్రభ వాహనం – (ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు) : అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ - మిగతా3లో

## పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం



- గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
- రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు
- గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం



## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు

- “జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం
- భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది ఆక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్లు భూభాగం మాత్రమే.

# మొరాయిస్తున్న మన మిత్ర




విజయవాడ

బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకుని డిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,ప్రజలకు - మిగతా3లో

మాటకందం - సామాజిక బలం RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటు బడ్జె సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. "మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచింది" అని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం.

కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి! కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం. మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది... మేం వచ్చాక ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. ఎల్ఈడీ బల్బులును ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. గతంలో న్యూస్ పేపర్ల చూస్తే అవినీతి వార్తలు ఉండేవి... మా హయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు. ప్రజల డబ్బును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. వరల్డ్ గేమింగ్ క్యాపిటల్ గా భారత్ రూపుదిద్దుకుంటోంది. మా పాలన బాగుండడం వల్లే మళ్లీ మళ్లీ గెలుస్తున్నాం. హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం... మహారాష్ట్రలోనూ అధికారం నిలబెట్టుకున్నాం" అని మోదీ వివరించారు.

**తప్పుడు హామీలివ్వం...**

'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 25 లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్ప్నార. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు.

**రాహుల్, కేజ్రీకి కౌంటర్**

ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫొటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్ల కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ (అద్దాల మేడ)పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు.

# కొరడా ఝళిపిస్తున్న ట్రంప్



**న్యూయార్క్ :** ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా దేశాలపై అదనపు సుంకాల కొరడాను ఝళిపిస్తున్నారు. అధికారంలోకి వస్తే అక్రమ వలసలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకుంటానని చెప్పినట్టుగానే.. ట్రంప్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కెనడా, మెక్సికో దేశాల నుంచి చేసుకుంటున్న దిగుమతులపై 25% సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు.. ఓ మత్తు పదార్థం తయారీకి అవసరమైన మూడి పదార్థాన్ని చైనా సరఫరా చేస్తోందని ఆరోపిస్తూ.. ఆ దిగుమతులపై 10 శాతం మేర అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులపై మాత్రం 10 శాతం సుంకం విధిస్తున్నట్టు ట్రంప్ నిర్ణయం తీసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ సుంకాలు విధించడానికి అనువుగా అమెరికాలో ఆర్థిక అత్యయిక పరిస్థితి ని ట్రంప్ ప్రకటించడం విశేషం. నిషేధిత మాదకద్రవ్యాలు అమెరికాలోకి రావడం.. వాటిని ప్రజలు వినియోగించడం వల్ల ఆరోగ్య సంక్షోభం ఏర్పడుతోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మత్తు పదార్థాల ను అక్రమంగా తరలిస్తున్న నేరగాళ్లకు, వాటి ముఠాలను చైనా అడుకోవడం లేదని ట్రంప్ మండిపడుతున్నారు. అందువల్లే ఆయన వైట్ హౌస్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేయించారు. ఇక మెక్సికోలో మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాలకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఆరోపించడం విశేషం. మాదకద్రవ్యాల తయారీ, ముఠాలకు మెక్సికో ప్రభుత్వం సహకరిస్తుందని ట్రంప్ మండిపడుతున్నారు. అవన్నీ కూడా అమెరికాకు చేరుతున్నాయని.. మాదకద్రవ్యాలను అధికంగా తీసుకోవడం వల్ల అమెరికన్లు చనిపోతున్నారని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ తన వైట్ హౌస్ ద్వారా ప్రకటించారు.మరోవైపు తనపై విధించిన సుంకాలపై మెక్సికో, చైనా కూడా ఘాటుగానే స్పందించాయి. అమెరికాపై ప్రతికార చర్యలు ఉంటాయని ప్రకటించాయి. తాము అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని చూపిస్తామని కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించారు.. 30 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై వెంటనే.. మరో 125 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 21 రోజుల తర్వాత సుంకాలు విధిస్తామని వెల్లడించారు.. ఈ లోగానే కెనడా కంపెనీలు ఉత్పత్తుల తయారీకి ప్రత్యామ్నాయాలను చూసుకోవాలని అన్నారు. ఇక మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా తమ దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఇతర మార్గాలు కూడా వెతుక్కోవాలని.. ప్లాన్ బి అమలు చేయాలని అధికారులకు సూచించారు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ఆరోపణలపై ఆమె మండిపడ్డారు. ప్రభుత్వానికి.. మాదకద్రవ్యాలను రవాణా చేసే ముఠాలతో ఎటువంటి సంబంధం లేదని ఆమె పేర్కొన్నారు.. ఇక అమెరికా తమపై విధించిన పది శాతం ఆదనపు సుంకాలను ప్రపంచ ఆరోగ్య సంస్థలో సవాల్ చేస్తామని చైనా హెచ్చరించింది. ట్రంప్ తీసుకొని నిర్ణయం డబ్ల్యూటీవో నిబంధనలను వ్యతిరేకించడమేనని మండిపడింది..

## వాళ్లను పంపేందుకు ముహూర్తం కావాలా?

### అస్సాం ప్రభుత్వంపై సుప్రీం సీరియస్

అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారివారి దేశాలకు వెనక్కి పంపుతుంటే.. భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. అక్రమంగా భారత్‌లో చొరబడి నివసిస్తున్నవారిని వెనక్కి పంపకుండా కాలయాపన చేస్తున్న అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉంటున్నవారితో పాటు అక్రమ మార్గాల్లో ఆ దేశంలోకి చొరబడి స్థానిక అమెరికన్ల అవకాశాలను కొల్లగొడుతున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారందరినీ వెనక్కి పంపి స్థానిక అమెరికన్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ ఎన్నికల కు ముందు హామీ ఇచ్చిన ట్రంప్, అధికారంలోకి వచ్చిన మర్నాటి నుంచే ఏరివేత కార్యక్రమం చేపట్టారు. అలా ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్నవారిలో సుమారు 18,000 మంది భారతీయులు ఉన్నారని అమెరికన్ ప్రభుత్వ సంస్థలు గుర్తించాయి. వారందరినీ డిటెన్షన్ సెంటర్లలో పెట్టిన అమెరికా, 205 మందిని మిలటరీ విమానం సీ-17లో ఎక్కించి భారత్‌కు వెనక్కి పంపించింది. టెక్సాస్ నుంచి బయలుదేరిన ఆ విమానం భారత్‌లోని అమృత్‌సర్ చేరుకుంది. నిజానికి భారతీయులను ప్రపంచవ్యాప్తంగా "మోస్ట్ యాక్సెప్టబుల్ కమ్యూనిటీ"గా చెబుతుంటారు. అంటే ఏ దేశానికి వెళ్లినా సరే.. భారతీయులు అక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను, చట్టాలను గౌరవిస్తూ.. తమ సంస్కృతిని సైతం కాపాడుకుంటూ జీవనం గడుపుతుంటారు. భారతీయుల కారణంగా స్థానికంగా ఆయా దేశాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతాయి తప్ప శాంతిభద్రతల పరంగా ఎన్నడూ విఘాతం కల్గించిన దాఖలాలు లేవు.

# మహాకుంభ్ మృతుల లెక్కలు దాచిపెడుతున్నారు



**న్యూఢిల్లీ:** మహాకుంభ్ మేళాలో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల లెక్కలను దాచిపెడుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, ఎంపీ అఖిలేష్ యాదవ్ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. తొక్కిసలా టలో చనిపోయిన వారి అసలైన లెక్కను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు లోక్‌సభలో మంగళవారం నాడు జరిగిన చర్చలో అఖిలేష్ మాట్లాడుతూ, మహాకుంభ్ ఏర్పాట్లపై మాట్లాడానికి బదులుగా ఆ ఆవెంట్‌ను ప్రచారం చేసుకునేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బీజీగా ఉందన్నారు. 100 కోట్ల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశామని బీజేపీ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అమృత్‌స్నాన్ సకాలంలో నిర్వహించడంలో విఫలమైందని, తొలిసారి అమృత్ స్నాన్ సంప్రదాయం దెబ్బతిందని అన్నారు. మహాకుంభ్‌లో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, అసలు లెక్కల్ని ప్రభుత్వం తొక్కిపెట్టిందని అఖిలేష్ అన్నారు. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు జేసీబీలను ప్రభుత్వం ఉపయోగించిందని ఆరోపించారు. మహాకుంభ్ యాత్రకు వచ్చిన కుటుంబాలకు తమ ప్రియతములను కోల్పోయి మృతదేహాలతో వెనక్కి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ప్రధాని, రాష్ట్రపతి సంతాపం తెలిపిన తర్వాత 17 గంటలకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి సంతాపం తెలిపారని, ఘటన జరిగినట్టు అంగీకరించారని అన్నారు.

ఆర్మీకి అప్పగించండి..

మహాకుంభ్ భద్రతా ఏర్పాట్లను ఆర్మీకి అప్పగించాలని అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం (బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు) ఒకదానితో మరొకటి ఢీకొన్నాయని విమర్శించారు. కుంభమేళా మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, రవాణా వంటి వివరాలను పార్లమెంటుకు సమర్పించాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

చైనా ప్రస్తావన

భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని, ఈ విషయం ప్రతి ఒక్కరికీ తెలుసునని అఖిలేష్ అన్నారు. "మనం మన భూమిని కోల్పోయాం. చైనా మన భూములను, మార్కెట్‌ను కొల్లగొట్టింది" అని ఆయన ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌కు మెట్రో రైలు ఇవ్వడాన్ని ఆయన ప్రశంసిస్తూనే, రాష్ట్రానికి మెట్రో రైలు తెచ్చిన ఘటన సమాజ్‌వాదీ ప్రభుత్వానిదేనని అన్నారు.


## మాది ముగ్గురు సభ్యుల వ్యవస్థ

### ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను తిప్పికొట్టిన ఇసి




**న్యూఢిల్లీ :** ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ నడుపుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను ఇసి మంగళవారం తిప్పికొట్టింది. తమది ముగ్గురు సభ్యుల సంస్థ అని ఇసి సుస్పష్టం చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలుజేయడానికి ఆప్ 'పదే పదే ఉద్దేశపూర్వకంగా పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను' తాము ఉమ్మడిగా గమనించామని ఇసి తెలియజేసింది. ఇసి ఏక సభ్య సంస్థ అనే అభిప్రాయాన్ని సృష్టిస్తున్నారని కమిషన్ విమర్శించింది. 'రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని తాము నిర్ణయించుకున్నామని, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటున్నామని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నామని ఇసి 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో తెలిపింది. బిజెపి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనను ఇసి అలక్షం చేస్తోందని ఆప్ కన్వీనర్ అర్విండ్ కేజ్రీవాల్ సహా పార్టీ అగ్ర నాయకులు ఆరోపించారు.రిటైర్‌మెంట్ అనంతర బాధ్యత స్వీకారం ఉద్దేశంతో రాజీవ్ కుమార్ బిజెపిపై చర్య తీసుకోవడం లేదని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజీవ్ కుమార్ 65వ ఏట ప్రవేశించిన మీదట ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇతర ఎన్నికల కమిషనర్లు.'ఇసిఐ ఏక సభ్య సంస్థ అన్నట్లుగా ఢిల్లీ ఎన్నికల్లో ఇసిఐని అపఖ్యాతి పాలుజేయడానికి పదే పదే పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఉమ్మడిగా గమనించింది, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటూ రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నాం' అని ఎన్నికల కమిషన్ తన 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేసింది. కమిషన్ ఈ విధంగా స్పందించడం అరుదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఆప్ అధికారం నిలబెట్టుకోవాలని ఆశిస్తుండగా, తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వాంఛిస్తోంది.

## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు



**న్యూఢిల్లీ:** భారత్-చైనా సరిహద్దు పరిస్థితిపై ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడంపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిప్పులు చెరిగారు. రాహుల్ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఇరువైపులా ట్రెడిషనల్ పెట్రోలింగ్ డిస్ట్రబెన్స్‌పైనే ఆర్మీ చీఫ్ చెప్పారని, ఆయన చెప్పని మాటలు చెప్పినట్టుగా రాహుల్ మాట్లాడటం సరికాదని అన్నారు. "జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం. భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది ఆక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్లు భూభాగం మాత్రమే. 1962 యుద్ధం తరువాత ఇది జరిగింది. 1963లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా చైనాకు 5,180 చదరపు కిలోమీటర్ల భూమిని ధారాదత్తం చేసింది. చరిత్రపై రాహుల్ అవగాహన పెంచుకోవాలి" అని రాజ్‌నాథ్ సింగ్ సోషల్‌మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై సోమవారంనాడు జరిగిన చర్చలో పాల్గొంటూ, 'మేక్ ఇన్ ఇండియా'లో భారత్ విఫలమైందని, ఆ కారణంగానే చైనా దేశంలో తిష్టవేసుకు కూచుందని ఆరోపించారు. చైనాబలగాలు మన భూభాగంలోనే ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారని, దీనిపై ఆర్మీ చీఫ్ మాత్రం వాస్తవం మాట్లాడారని అన్నారు. చైనా బలగాలు మన భూభాగంలోనే ఉన్నాయని ఆర్మీ చీఫ్ చెప్పినట్టు రాహుల్ పేర్కొన్నారు. తయారీ రంగంలో భారత్ వెనుకబడటం వల్ల చైనా వస్తువులు దేశంలోకి వస్తున్నాయని అన్నారు. ఉత్పత్తిరంగంపై భారత్ పూర్తి స్థాయి దృష్టిసారించాలని పేర్కొన్నారు.

## రూపాయికి ఏమైంది

**ముంబై :** అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చారిత్రాత్మక క్షీణతను చవి చూసింది, మొదటిసారిగా రూ. 87 స్థాయికి పైగా పతనమైంది. కరెన్సీ మార్కెట్ ప్రారంభంలో, డాలర్‌తో రూపాయి 42 పైసల పతనంతో 87.06 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆ నష్టం 55 పైసలకు చేరింది. ఈ భారీ పతనం కారణంగా, యూఎస్ డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ రూ. 87.16 కు పడిపోయింది. రూపాయి పతనానికి కారణం డాలర్ ఇండెక్స్ బలపడడం. ఇది, డాలర్‌తో ట్రేడ్ చేసే కరెన్సీలపై ప్రభావం చూపించింది. అమెరికా విధించిన సుంకాలు డాలర్ ఆకర్షణను పెంచాయి, ఫలితంగా దీనికి వ్యతిరేకంగా పని చేసే అన్ని కరెన్సీలలో క్షీణత కనిపించింది. ముఖ్యంగా, వర్ధమాన దేశాలకు అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు, భారత కరెన్సీ రూపాయిని బలహీనపరిచేలా పని చేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో కనిపించిన బలహీనత జూ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువను 87.16 కనిష్ట స్థాయి వద్దకు పడిదోసింది. ఈ పతనం ఇంకా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. రూపాయి పతనం వల్ల భారతీయ ఎగుమతి కంపెనీలు, ముఖ్యంగా ఐటీ కంపెనీలపై సానుకూల ప్రభావం పడుతోంది, విప్రో షేర్లు లాభపడుతున్నట్లు కనిపిస్తోంది.

## జిల్లాలో ఏఎంసీ కమిటీలకు

# రిజర్వేషన్లు ఖరారు

స్వర్ణసాగరం వాకాడు :

జిల్లాలో ఏఎంసి కమిటీలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. మార్కెట్ కమిటీ రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. గూడూరు ఓసి జనరల్, వాకాడు ఎస్సీ మహిళ, చంద్రగిరి బీసీ మహిళ పాకాల ఎస్సీ జనరల్, తిరుచానూరు ఓసి జనరల్ ఎస్టీ జనరల్, నాగలాపురం ఓసి మహిళ, బి.యన్ కండ్రిగ ఎస్టీ జనరల్, పుత్తూరు బీసీ జనరల్ వెంకటగిరి ఓసి మహిళ, శ్రీకాళహస్తి ఓ సి మహిళ, సూళ్లూరుపేట బీసీ మహిళ, నాయుడుపేట ఓసి జనరల్‌గా నిర్ధారించబడ్డాయి.

# నిర్మాణంలో ఆగిపోయిన ఇళ్ళకు బిల్లులు చెల్లిస్తాం

-మొదటిపేజీ తరువాయి

గ్రామస్తులు అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసిన మంత్రి అనంతరం మంత్రి కొలుసు పార్థసారధి కి దుశ్శాలువతో పూల దండలతో సన్మానించిన గ్రామ పెద్దలు అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్ధించానన్నారు వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు, స్వామి వారి సన్నిధిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి, సి, రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గతంలో 2014- 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా డబ్బులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి రూ,3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు

అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు,

ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.కోరిన కోరికలు తీర్చే స్వామి శోభనాచల స్వామి

ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలు విరివిగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు గ్రామ పెద్దలు భక్తులు, స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# మొరాయిస్తున్న మన మిత్ర

-మొదటిపేజీ తరువాయి

సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకునేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

**తొలిరోజే వాట్సాప్ పేజీ క్రాష్?**

మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అది మొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు.వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛనంగా ప్రారంభించింది. దీనికోసం 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవచ్చు. ఊతి అని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతుంది.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లభించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు




సంబంధించిన విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రకటించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే వాట్సాప్‌లోనే కావాల్సిన సేవలు లభిస్తాయని చెప్పారు. వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుండా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభించిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహిస్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరాయం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది. జనన, మరణ ధృవీకరణలు వాట్సాప్‌లోనే వస్తాయని ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన ఏ సేవల్ని ఎంచుకున్నా తిరిగి మెయిన్ మెనూకు వెళ్లిపోవడం, స్పందన లేకుండా ఉండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. వీలైనంత త్వరా వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

## ఆ హాస్టల్‌కు
# ఆమె వార్డెన్ కాదు.. విజిటర్..

- ఆ హాస్టల్ వార్డెన్ రూటే సపరేట్
- సమస్యను చెప్పినా స్పందించరు
- విద్యార్థులకు అరకొర వసతులు
- మెనూ ప్రకారం వంట చేయరు
- విద్యార్థుల పర్యవేక్షణ అసలే పట్టదు
- తంబు వేస్తారు వెళ్ళిపోతారు
- గ్రామ సింహాలకు అవాసాలుగా వంటగది
- ఉన్నతాధికారే ఆమెకు అండ దండ

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

పేద విద్యార్థినులు పడుతున్న కష్టాలు చూసి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎన్నికలలో గెలిచిన వెంటనే వారి బాగోగులు చూడడం కోసం సొంత నిధులతో శ్రీకాళ హస్తి నియోజకవర్గం లోని బాలికల హాస్టల్ ను బాగు చేయాలనే ఉద్దేశంతో ఆయన సొంత నిధులతో హాస్టల్లో మౌలిక వలసలు ఏర్పాటు చేస్తున్నారు. పేదింటి ఆడబిడ్డలు తమ ఆడబిడ్డలతో సమానంగా చూసుకోవాలని ఉద్దేశంతోనే ఈ కాలాస్తి నియోజకవర్గంలోని బాలికల హాస్టల్‌కు మహర్ద శ కల్పించారు. ఒక కాళహస్తి నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఇంకెంత మంది ఆడబిడ్డలు బాధపడుతుంటారని ఆయన ఏకంగా మంత్రివర్గ సమావేశంలోని హాస్టల్లో విద్యార్థులు సమస్యలపై పై చర్చించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని ఒప్పించి రాష్ట్రంలోనే హాస్టల్స్‌కు వరాలజల్లు కురిపించారు. హాస్టల్స్ పునరుద్ధించడానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయించారు. ఆయన ఆడబిడ్డల కోసం ఇంత చేస్తుంటే ఎమ్మెల్యే బొజ్జల బొజ్జల నియోజక వర్గంలో ఆయన మాటలు తుంగలో తొక్కి ఓ వార్డెన్ ఆమె చేతివాటం చూపిస్తున్నది. శ్రీకాళహస్తి పట్టణంలోని నెంబర్ వన్, నెంబర్ టు హాస్టల్స్, ఒకే దగ్గర ఉన్నవి. నెంబర్ వన్ హాస్టల్లో **51** మంది విద్యార్థులు ఉన్నారు. నెంబర్ **2** హాస్టల్లో **58** మంది విద్యార్థులు ఉన్నారు. హాస్టల్ అభివృద్ధికి లక్షల రూపాయలు వెచ్చించి ఎమ్మెల్యే సొంత డబ్బులతో రిపేర్లు చేయించిన కూడా విరిగిన తలుపులతో అసలు తలుపులే లేకుండా బాత్రూములు దర్శనమిస్తున్నాయి. కొన్ని బాత్రూంలో మరమ్మతులు చేయిస్తే వాటిని శుభ్రం చేయకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. విద్యార్థులు బాత్రూములు ఉపయోగించుకోవాలంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఆ హాస్టల్లో ఐదు మంది సిబ్బంది పని చేస్తున్న కూడా బాత్రూములు పరిస్థితి ఇలా తయారయింది.

**సమస్యలు చెప్పిన పట్టించుకోరు**

విద్యార్థులకు అరకోర వసతులు ఉన్నాయి. ఆ సమస్యలు పట్టించుకోండి వార్డెన్ గారు.... అదేవిధంగా విద్యార్థులు ఉదయం పాఠశాలకు వెళ్లే సమయంలో శ్రీకాళహస్తి -చెన్నై ప్రధాన రోడ్డు మార్గంలో వారికి ఆర్టిసి బస్సు వస్తుంది అయితే వారిని బస్సులో ఎక్కించేటప్పుడు కనీసం తమ సిబ్బంది నైనా దగ్గరుండి బస్సు ఎక్కించండి విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్వర్ణ సాగరం దినపత్రిక చెప్పినా కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. చెప్పిన రెండు రోజులు పాటించారు తర్వాత యధాతథ. .తదాప్రియ అన్న చందాన ఆ వార్డును వ్యవహరిస్తున్నది.

**గ్రామ సింహాలకు ఆవాసంగా వంటగది.**

నెంబర్ వన్, నంబర్ టు హాస్టల్స్ కు రెండువంట గదులు ఉన్నాయి. ఈ రెండు హాస్టల్స్ కు ఒకే వార్డెన్ దీంతో ఈ వార్డెన్ ఒకే వంటగదిని ఉపయోగించుకుంటుంది నెంబర్ వన్ హాస్టల్ వంటగదిని మాత్రం గ్రామ సింహాలకు అప్పజెప్పింది. గదులు లేక ఇబ్బంది పడుతుంటే వీధి కుక్కలకు ఆవాసాలుగా ఇక్కడ వంటగదిదర్శిస్తుంది.

**హాస్టళ్లకు చుట్టం చూపులా వస్తుంది వార్డెన్**


ఈ వార్డెన్ రూటే సపరేట్ ఉదయం **6** గంటలకు వస్తుంది తంబు వేస్తుంది వెళ్ళిపోతుంది కనీసం విద్యార్థులు స్కూలుకు వెళ్లేంతవరకు కూడా వేచి ఉండలేని పరిస్థితి. అదే విధంగా రాత్రి వచ్చి తంబు వేసి **9** గంటలకు వెళ్ళిపోతున్నారు. హాస్టల్లో ఇన్ని సమస్యలు ఉన్న ఈమె పట్టించుకోవడానికి హాస్టల్ కి సక్రమంగా వస్తే కదా అని పలువురు విద్యార్థిని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ఆ ఉన్నతాధికారే ఈమెకు అండ దండ**

హాస్టల్లో ఇన్ని సమస్యలు ఉన్నా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆమెకు వత్తాసు పలుకుతూ సమస్యల ఉన్నా కూడా నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారు ఆ ఉన్నతాధికారి. స్థానిక ఎమ్మెల్యే గారు... మీరైనా ఈ హాస్టల్ వార్డెన్ తీరుపై స్పందించి విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేసి, నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు








## వ్యాపారులపై వేధింపులు వద్దు

-మొదటిపేజీ తరువాయి

రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని.. ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని... ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు. రెవెన్యూ రాబడులపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు రాగా...ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తి-వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని...అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలు చూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉగాది నుంచి పీ4 విధానం అమలు

-మొదటిపేజీ తరువాయి

చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైభవంగా రథసప్తమి

-మొదటిపేజీ తరువాయి

సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఉదయాత్పూర్వం నుండి ఎంతో ఆసక్తితో నిరీక్షిస్తున్న వేలాది మంది భక్తిపారవశ్యంతో పులకించారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

**ఆయురారోగ్యప్రాప్తి :**

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి , పాలక మండలి సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, ఎన్. సదాశివరావు, శ్రీమతి సుచిత్ర ఎల్లా, నరేష్ , శాంతా రామ్ , రాజశేఖర్ గౌడ్ , శ్రీమతి రంగశ్రీ , శ్రీమతి జానకి దేవి , వీర బ్రహ్మం , ఎస్పీ హర్షవర్ధన్ రాజు , మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ వినాయక వైన్స్ వినూత్న ఆఫర్
## లక్కు కోసం లిక్కర్



**కాకినాడ :** కాకినాడలోని వినాయక వైన్స్ నిర్వాహకులు వినూత్న ఆఫర్ ప్రకటించారు. మందు తాగండి .. థాయ్లాండ్ వెళ్లండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమ దుకాణంలో అన్నిరకాల బ్రాండ్లు దొరుకుతాయని.. మద్యం కొన్న వారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించారు. కావాల్సిన బ్రాండ్‌ను తాగడమే కాదు.. ఫ్రీగా థాయ్లాండ్ వెళ్లే అదృష్టాన్ని పరీక్షించుకోండి అంటూ ఆఫర్ ఇచ్చారు.మందుబాబులు తమ షాపులో లిక్కర్ కొంటే.. టోకెన్ ఇస్తామని.. వాటిని లాటరీ తీస్తామని చెబుతున్నారు. లాటరీలో పేర్లు ఉన్నవారికి కారు, బైక్, సెల్ఫోన్ వంటి గిఫ్టను కూడా ఇస్తామని ప్రకటించారు. లాటరీలో మొదటి బహుమతిగా.. థాయ్లాండ్ వెళ్లొచ్చు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఆఫర్ ఇప్పుడు ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసిన మందుబాబులు.. కిక్కు కోసం కాకున్నా.. లక్కు కోసం లిక్కర్ ఎక్కిస్తున్నారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ వైన్స్ నిర్వాహకులు వివిధ ఆఫర్లు ప్రకటించారు. ఇటీవల అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిచ్చాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారు. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఏపీలో చాలాచోట్ల మద్యం షాపులకు టెండర్లు వేసిన వారు బయట నుంచి అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. తక్కువ వడ్డీకి తీసుకొచ్చినా.. లక్షలకు రెండు రూపాయలు ఉంటుంది. తక్కువలో తక్కువ రూ.20 లక్షల వరకు అప్పులు చేసిన షాపులు పెట్టిన వారు ఎందరో ఉన్నారు. ఆ అప్పునకు నెలకు రూ.40 వేలు వడ్డీ అవుతుంది. ఆ వడ్డీ, సిబ్బంది జీతాలు, షాపు నిర్వహణ ఖర్చులు.. అన్నీ కలిపి నెలకు లక్ష రూపాయలకు వరకు అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.ఆ ఖర్చులన్నీ పోనూ లాభాలు రావాలంటే అమ్మకాలు భారీగా ఉండాలి. ఏదో ఆశించి టెండర్లు వేశామని.. కానీ అనుకున్న స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. అందుకే లాభాలు రాకపోయిన పర్వాలేదు.. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చినా చాలని ఇలాంటి ఆఫర్లు ఇస్తున్నట్టు మద్యం దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.

# తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036


# పంగనామాల డ్రామానాయుడు చంద్రబాబు.

## డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి....



పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 4.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నో హామీలు గుప్పించి రాష్ట్ర ప్రజలకు పంగనామాలు పెట్టినట్లు డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం చిల్లకూరులోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేడు బోర్డు తిప్పేసిన ది గ్రేట్ మోసకారి చంద్రబాబు నాయుడు అని విమర్శలు కురిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తి కావస్తున్న నేటి వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయలేదని ఆయన మండపడ్డారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రు3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసపూరిత మాటలు చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆఊసే లేకుండా రాష్ట్రంలో నిరుద్యోగ యువత లేనట్లుగా వ్యవహరించడం దారుణమని అన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 2019లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు ఉపాధి కల్పనలో కనీవిని ఎరగని రీతిలో ఉపాధినందించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని కొనియాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటి వద్దకే పాలనందించిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిఅని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండేళ్ల పాటు కరోనా విజృంభన సమయంలో ఎప్పటికప్పుడు అధికారులతో మమేకమై అత్యున్నతమైన వైద్యం అందించడంతోపాటు కరోనా కట్టడి, వ్యాక్సినేషన్ అందించడంపై దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వైద్యం అందించి దేశ నలుమూలల ప్రశంసలందుకున్న ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని ఆయన తెలియజేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీ ఎక్కడ? 3వేలు నిరుద్యోగ భృతి ఎక్కడ? 2025 జనవరి 1న విడుదల చేస్తామని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఎక్కడ? స్వయం ఉపాధి కల్పన ఎక్కడ? వలంటీర్లను కొనసాగిస్తూ పదివేలు రూపాయలు పారితోషకం ఇస్తామని చెప్పిన మాట ఎక్కడ? జాబు కావాలంటే బాబు రావాలన్నావ్ జాబులు ఎక్కడ? వర్క్ ఫ్రం హెూం ఉద్యోగాలు ఎక్కడ? అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షలాది కంపెనీలను తీసుకొస్తామని చెప్పిన మాట ఎక్కడ?ఇకనైనా కూటమి ప్రభుత్వ నాయకులు సిగ్గు తెచ్చుకొని ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే గారి చొరవతో వీధి వ్యాపారులకు స్థలాలు.

## ఏఐటీయూసీ అండతో వీధి వ్యాపారులకు న్యాయం.

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి,

స్థానిక ఎమ్మెల్యే చొరవతో... పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్,చెంచయ్య నాయుడు అధికారుల సహకారంతో వీధి వ్యాపారులకు స్థలాలు కేటాయించినందుకు ఏఐటియుసి నాయకత్వం వారికి అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణం నందు సినిమా హల్ వీధిలో మార్కెట్ లైన్ దగ్గర గత 30 సంవత్సరాలుగా వ్యాపారాలు చేస్తున్న చిరు వ్యాపారులను ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నందువలన గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు వారిని అక్కడి నుండి తొలగించి, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు ఏర్పాటు చేయాలని అధికారులకు



తెలియపరచడం జరిగింది. వీధి వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి 2014 వీధి వ్యాపారుల చట్టం ప్రకారం తొలగించిన వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని కోరడం జరిగింది. సంబంధిత అధికారులతో చర్చించి వ్యాపారులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.మంగళవారం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, చెంచయ్య నాయుడు ఏఐటీయూసీ నాయకత్వంతో కలిసి వ్యాపారుల సమస్యలపై కమిషనర్ తో చర్చించి వ్యాపారులకు స్థలాలు కేటాయించిన ఎండార్స్ మెంట్ లెటర్ ఇచ్చేంతవరకు వారితో పాటు ఉండి ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఉన్నటువంటి బాలుర వసతి గృహం ప్రహరీ మొదలుకొని ప్రహరీ చివరి వరకు వ్యాపారులకు అనుమతి ఇవ్వాలని కమిషనర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జనమాల గురవయ్య, గోపి, వై. యస్. మణి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, జనార్ధన్, మురళి,కన్నయ్య,రమేష్,లతీఫ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి నర్సింగ్ కళాశాలసే క్యాన్సర్ పై అవగాహన సదస్సు




పూతలపట్టు స్వర్ణసాగరం జనవరి 4

ఎస్ వి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ దేవి ప్రియఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో మంగళవారం పూతలపట్టు ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ క్యాన్సర్.దినోత్సవాన్నిపురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు.క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఎస్ వి నర్సింగ్ విద్యార్థులు సిబ్బంది ప్లే కార్డ్స్ తో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు ఈ సదస్సులో క్యాన్సర్ అంటే ఏమి క్యాన్సర్ రావడానికి గల కారణాలు క్యాన్సర్ రకాలు, క్యాన్సర్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి వాటిపై అవగాహన కల్పించారు.అలాగే క్యాన్సర్ ఎన్నో రకాలుగా ఉన్నాయి అందులో రొమ్ము, గర్భాశయ, మరియు నోటి క్యాన్సర్ ల గురించివివరంగాతెలియజేశారు.ఈ కార్యక్రమానికి పూతలపట్టు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, సిహెచ్ఓ శ్రీనివాస మూర్తి ఎస్వి నర్సింగ్ కళాశాల అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

# వరదయ్యపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిన్ని తేజ



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 04

వరదయ్యపాలెం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు గా , చిలమత్తూరు పంచాయతికి చెందిన... చిన్ని తేజ పార్టీ నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులు బాబు ఆదేశాల మేరకు నియమిచారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసీసి అధ్యక్షులు వైయస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంనియమించడం జరిగింది.

చిన్ని తేజ మాట్లాడుతూ పార్టీ పెద్దలు నామీద నమ్మకం ఉంచి నన్ను వరదయ్యపాలెం మండల అధ్యక్షులు గా నియమించిన నియోజకవర్గ ఇంచార్జి బాలగురవం బాబు అన్నకు మరియు షర్మిల మ్మ కు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూన్నాను మరియు పార్టీ మండల నాయకులను కలుపుకుంటూ పార్టీ బలోపేతం చేసుకొని 2029 లో మండల లో కాంగ్రెస్ పార్టీ కి నావంతు కృషి చేసి పార్టీని విజయకేతానం ఎగురావేస్తానని చెప్పడం జరిగింది

# విద్యార్థులు ఆధునిక సాంకేతికతను పెంపొందించుకుని తమ లక్ష్యాలను సాధించాలి

## కె ఈ సి వైస్ చైర్మన్ డా సునీల్ రాజ్

స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 4 :



కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఈ సి ఈ విభాగం ఆద్వర్యం తో కె ఈ సి టెక్నికల్ ఫస్ట్ – 2025 ను అడ్వాన్స్ మైక్రో వేవ్, కాగ్నిటివ్ రేడియో ల్యాబ్ నందు నిర్వహించారు. సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఎఐ ఎం ఎల్, డాటాసైన్సు, విభాగాల నుంచి బీటెక్ విద్యార్థులు పాల్గొని ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రాజెక్ట్ ఎక్సపోను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతను పెంపొందించుకుని తమ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థుల లక్ష్య సాధనకు ఈ ప్రాజెక్ట్ ఎక్సపో ఒక వేదిక అని అన్నారు. ప్రాజెక్ట్ ఎక్సపోలతో విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసి నూతన టెక్నాలజీ తెలుసుకొనే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సు టెక్నాలజీని వివిధ ఇంజనీరింగ్ టెక్నాలజీలలో ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. విద్యార్థులు తమ మాడ్యూల్స్ ను ఉత్పత్తిగా మార్చడానికి, భవిష్యత్తులో పేటెంట్ ఫైల్ చేసే విదంగా పరిశోధన చేయలన్నారు. ఈ సందర్భంగ స్త్రీల భద్రత, సౌరశక్తి, బ్యాటరీ టెక్నాలజీ, హెూమ్ ఆటోమిషన్, డ్రోన్ టెక్నాలజీ, రాడార్లకు సంబంధించి మొత్తం 28 బృందాలు (80 మంది విద్యార్థులు) వారి వినూత్న ప్రాజెక్ట్ మాడ్యూల్స్, చార్టతో ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ ఎక్సపోను కుప్పం జూనియర్ కళాశాల, ఎంఎఫ్సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నడుమూరు మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు 560 మందికి పైగా సందర్శించి లబ్ధి పొందారు. ఈ సందర్భంగ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర బాబు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. భాస్కరన్, భవిష్యత్ సమాజ నిర్మాణానికి ప్రాజెక్ట్ ఎక్సపోల వల్లా కలిగే ప్రయోజనాలు, సంభావ్యతను విద్యార్థులకు వివరించారు. ఆర్ అండ్ డి డైరెక్టర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ జి.ఎన్. కోదండ రామయ్య ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, మేనేజ్మెంట్ రంగంలో విద్యార్థుల ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం జరపడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్లు డా. కె. రసదురై, డా శేఖర్ నిర్వహించారు. డా అజయ్ కుమార్ రెడ్డి, డా జ్ఞానమూర్తి, డా. నవీన్ కుమార్, డా. సంతోష్, డా. సతీష్ జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం అన్నదాతలు ఆవేదన

బంగారుపాళ్యం స్వర్ణసాగరం ఫిబ్రవరి 4

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాలెం మండలంలో పంటలు పండిస్తున్న రైతులకు మండలంలో ఎరువుల కోసం ఆవేదన చెందుతున్నారు సోమవారం గ్రోమోర్ అంగడి వద్ద ఎరువులు ఉన్నాయని తెలియడంతో మండలంలోని రైతులు క్యూ లైన్ లో నిలబడి చాలీచాలని ఎరువులు తీసుకు వెళ్లారు మండలంలో నీళ్ల పుష్కలంగా వున్న నేపథ్యంలో మండలంలోని రైతులు వరి,మేరప,ఇతర పంటలు అధికంగా పండిస్తున్నారు మండలంలో ఎరువుల దుకాణలలో రైతు భరోసా కేంద్రంలో ఎరువులు అందుబాటులో లేకపోవడంతో మండలంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా కేంద్రంలో ఎరువులు పంపిణీ చేయాలని మండలంలోని రైతులు కోరుచున్నారు

# కుప్పం రైల్వే ప్రయాణీకులకు రక్షణ ఏది....





ప్రయాణీకుడిపై దాడి చేసిన స్టేషన్ మాస్టర్..

108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలింపు..

స్వర్ణ సాగరం న్యూస్ కుప్పం ఫిబ్రవరి 4 :

కుప్పం రైల్వే స్టేషన్లో ప్రయాణికుడి పై దాడి చేసిన రైల్వే స్టేషన్ మాస్టర్. దాడిలో గాయపడ్డ మునికన్ను(55)కు రూ.40వేలు చెల్లించుకున్న స్టేషన్ మాస్టర్ వికాస్..రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పం రైల్వే స్టేషన్లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమృత్ భారత్ పథకంలో భాగంగా కుప్పం రైల్వేస్టేషన్లో మూడవ ప్లాట్ ఫామ్ పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. ఇదే సమయంలో కుప్పం నుండి బెంగళూర్ వెళ్లేందుకు రెండు వారాల పాటు కుప్పంలో రైళ్ల నిలుపదలను తాత్కాలికంగా రద్దు చేశారు. ఈ విషయమై ప్రయాణికుడు స్టేషన్ మాస్టర్తో వివరాలు త్వరగా స్టేషన్ మాస్టర్ దుర్గ ప్రవర్తించారని ఈ విషయమై ప్రయాణికుడి స్టేషన్ మాస్టర్ దాడి చేసినట్లు తోటి ప్రయాణికులు తెలిపారు. బెంగళూరు వెళ్లడానికి ప్రత్యామ్నాయంగా రైల్వే అధికారులు మల్లనురు రైల్వేస్టేషన్లో పలు రైళ్లకు స్టాపింగ్ ఇచ్చారు. అయితే వందల సంఖ్యలో ప్రయాణీకులు కుప్పం నుంచి మళ్లనురుకు బస్సు, ఆటో, ద్విచక్ర వాహనాల్లో రోడ్డు మార్గనమున చేరుకుంటున్నారు. అయితే మాల్లనూరు రైల్వేస్టేషన్లో తమకు ఎలాంటి రక్షణ లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. అర్ధరాత్రి, వేకువజామున రైల్వే స్టేషన్ కు వచ్చు, వెళ్ళుప్రయాణీకులుతీవ్రభయాందోళనలకుకులవుతున్నామని ప్రయాణికులు వాపోయారు.

# నెల్లి మిట్టకండ్రిగ గిరిజన కాలనీలో పర్యటించిన జనసేన నేత సురేష్ నాయుడు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 4

సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు మంగళవారం మండలంలోని నెల్లిమిట్ట కండ్రిగ గిరిజన కాలనీలో పర్యటించారు ఈ సందర్భంగా స్థానిక సమస్యలను గిరిజన అవసరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్థానిక సమస్యలను గిరిజన అవసరాలను అడిగి తెలుసుకున్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టిట్కోచైర్మన్ అజయ్ కుమార్ సూచన మేరకు సమస్యలపై దృష్టి పెట్టిపరిష్కరించేందుకుకృషి చేస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని 117 పంచాయతీలలో వారి వారి అవసరాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకుతాను దృష్టి పెట్టినట్లు తెలిపారు ఈ పర్యటనలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులుసందూరి శ్రీహరి బోలా అశోక్ కావలి మస్తాన్ సుమన్ రెహమాన్ చిన్న తదితరులు పాల్గొన్నారు

# మంత్రి వై సత్య కుమార్ యాదవ్ కి ఘన స్వాగతం పలికిన కోలా ఆనంద్



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 04

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మరియు వైద్య, విద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి కోలా ఆనంద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ని శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. తదుపరి శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్చాలుతో మంత్రి ని సత్కరించారు. ఈ స్వాగత కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తో పాటు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరజీవన శైలి ద్వారా క్యాన్సర్ నివారణ



అవగాహన కార్యక్రమంలో దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్

సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 04

ఆరోగ్యకరజీవన శైలి ద్వారా క్యాన్సర్ను నివారించుకోవచ్చునని తిరుపతి జిల్లా సత్య వేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ చెప్పారు .మంగళవారం ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.క్యాన్సర్ను ప్రాథమిక స్థాయిలో గుర్తించడానికి ప్రభుత్వం ఇంటింటి సందర్శన ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు శ్రీకారం చుట్టినట్టు ఆయన గుర్తు చేశారు.ఇందులో భాగంగానే ప్రస్తుతం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తిస్తున్నట్టు ఆయన చెప్పారు.అయితే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకర ఆహార అలవాట్లు అలవర్చుకుంటే క్యాన్సర్ బారిన పడకుండా ఉండొచ్చునన్నారు.దీంతో పాటు సరైన వ్యాయామం కూడా అవసరమన్నారు.పైగా మద్యం సేవించడం, హాన్స్ వంటి రసాయన కారకాలు ఉన్న పదార్థాలను నమలడం నోటి క్యాన్సర్కు దారి చేసే అవకాశాలు ఉందన్నారు.తదనంతరం క్యాన్సర్ లక్షణాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వైద్యులు,వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగజ్యోతి,ల్యాబ్ టెక్నీషియన్ మురళి,స్టాఫ్ నర్స్ పార్వతి,వనిత,ఏఎన్ఎంలు సుమలత,యమున, సరస్వతి,స్వాతి,ఇంద్రాణి,లతాదేవి,లావణ్య తదితరులు పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు....



స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 4 :

ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను టిడిపి కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్లు దాము, సురేష్, ఎం ఆర్ సురేష్, జగన్, రవి మైనార్టీ అధ్యక్షులు జాకీర్ భాష కలిశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో నిమ్మల రామానాయుడు కుప్పంలో ఉంటూ ఎన్నికలను పర్యవేక్షించారు. కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహంలో టిడిపి కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## పలు దుకాణాల ను విస్తృత తనిఖీలు నిర్వహించిన ఆలయ ఈవో పెంచల కిషోర్





కాణిపాకం, ఫిబ్రవరి 4 స్వర్ణ సాగరం

ఆలయం వద్ద పలు దుకాణాల ను ఆవిస్తృత తనిఖీ నిర్వహించిన ఆలయ ఈవో పెంచల కిషోర్ . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ , దేవాలయ దుకాణ సముదాయాలు, పాలాభిషేకానికి విక్రయించు స్థలం వద్దా, లగేజీ భద్రపరుచుకును, పాదరక్షకులు భద్రపరచుకును, మరియు, సెల్ ఫోన్లు భద్రపరచుకును కౌంటర్ల వద్దా కొబ్బరికాయలు కొట్టు ప్రదేశంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు, అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సూచించారు, కొబ్బరికాయలు కొట్టు ప్రదేశంలో డబ్బులు వసూలు చేయకూడదని సూచించారు, భక్తులు నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు, ఆంధ్రప్రదేశ్ సీఎం డాష్ బోర్డు, క్యూఆర్ కోడ్ల స్కానింగ్ గురించి భక్తులకు తెలియజేసి అభిప్రాయాలు తెలియజేయమని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఈవో లు రవీంద్రబాబు, ప్రసాద్, సూపర్డెంట్ రంగస్వామి, తదితరులు ఉన్నారు.

# వి ఎస్ యూ లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 4

మండలంలోనికాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ యన్ ఎస్ ఎస్ మరియు పి యం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా మంగళవారంప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు మాట్లాడుతూ, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులపై అవగాహన పెంపొందించడం సమాజానికి చాలా అవసరమని పేర్కొన్నారు. జీవితశైలిలో మార్పులు, ఆరోగ్యకరమైన ఆహారం, మరియు మానసిక శాంతి క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర వహిస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులు తమ కుటుంబాలు మరియు సమాజంలో క్యాన్సర్ పట్ల సరైన అవగాహన కల్పించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.అంతరం డాక్టర్ కె. వరుణ్ ప్రకాష్ (శస్త్రచికిత్స ఆంకాలజీ విభాగం) మాట్లాడుతూ, క్యాన్సర్ చికిత్సలో తత్వచికిత్స (early detection) ఎంతటి కీలకమో వివరించారు. ప్రతి వ్యక్తి నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, పూర్తి ఆరోగ్యంగా తిరిగి జీవించవచ్చని తెలిపారు. శస్త్రచికిత్స (surgical oncology) విభాగంలో సాధ్యమైన ప్రగతిని వివరించిన ఆయన, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు క్యాన్సర్ గురించి ఉన్న తప్పుదారి పట్టించే మిథ్యాభిప్రాయాలను అధిగమించాల్సిన అవసరం ఉందని తెలిపారు.డాక్టర్ జి. హరి ప్రియ (మెడికల్ & రేడియేషన్ ఆంకాలజీ విభాగం, ACSR ప్రభుత్వ మెడికల్ కాలేజ్, నెల్లూరు) మాట్లాడుతూ, రేడియేషన్ మరియు మెడికల్ ఆంకాలజీ విభాగాలలో ఎదురయ్యే సవాళ్లు మరియు అవకాశాల గురించి వివరించారు. ధూమపానం, మద్యం సేవ, కలుషిత ఆహారం, మరియు శారీరక కదలికల లోపం వంటి జీవితశైలీ కారకాలు క్యాన్సర్ కు కారణమవుతాయని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవ నశైలి పాటించడం, సకా లంలో వైద్య సలహాలు తీసు కోవడం ద్వారా క్యాన్సర్ను నివారించవచ్చని స్పష్టంగా పేర్కొన్నారు. మానసిక స్థైర్యం కూడా రోగులలో కీలక పాత్ర వహిస్తుందని, రోగులను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపించడానికి కుటుంబ సభ్యుల మద్దతు చాలా అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా.కె.సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, యన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.ఉదయ్ శంకర్ అల్లం, జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, సీనియర్ జనలిస్ట్ ఎ.జయప్రకాశ్, కార్యనిర్వాహకులు డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి, ఇతర ఫ్యాకల్టీ సభ్యులు, మరియు పి.ఎం.పి సభ్యులు, యన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. విద్యార్థులు మరియు వాలంటీర్లు క్యాన్సర్ పై అవగాహన కల్పించే పోస్టర్లు మరియు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి సామాజిక బాధ్యతను ప్రదర్శించారు.




# సిమెంట్ రోడ్డు పనులపై అధికారుల విచారణ రసాబసా..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 4.

మండలంలోని శిరసనంబేడు గ్రామంలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డు పనులకు సంబంధించి దోమ ఏపిడి వరప్రసాద్ రావు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన విచారణ రసబసగా సాగింది. అభివృద్ధి పనులకు సంబంధించి పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో తీర్మానం తీసుకోవాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణ రెడ్డి డిమాండ్ చేశారు. పంచాయతీ సర్పంచ్ అనుమతులు లేకుండా కేవలం వార్డు సభ్యుల అనుమతితో పనులు చేసుకోవచ్చని అదే పార్టీకి చెందిన సుందర్ రామిరెడ్డి, రమణయ్య, కిష్టయ్య తదితరులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇరు వర్గాల వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీ, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలు సలహాలు మేరకే పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన వేలూరు హరిబాబు రెడ్డి పేరు మీదుగా పనులు చేయాలని మురళీ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే లక్షలు కేటాయించి సిమెంటు రోడ్డు పనులు పూర్తి చేశామని, హరిబాబు రెడ్డి పేరుతో పనులు ఇవ్వడం కుదరదని మరో వర్గం భీష్మించారు. ఇరు వర్గాల వారు బూతు పదజాలంతో దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగారు. చివరకు చేసేది లేక అధికారులు ఎమ్మెల్యే వద్ద పంచాయతీ పెట్టుకోవాలని చేతు లెత్తేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీల రాణి,మండల పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు ప్రెసిడెంట్ దామెర ప్రసాద్ నాయుడు, మురళి నాయుడు, సిద్ధుల నాయుడు, రమణయ్య, రఘురామయ్య, శేఖర్ నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఐరాల ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఎయిడ్స్ లెప్రసీ టీ బి నియంత్రణ అధికారి వెంకట ప్రసాద్ సందర్శించారు





ఐరాల ,ఫిబ్రవరి 4 స్వర్ణ సాగరం

ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆషా డే సందర్భంగా జిల్లా ఎయిడ్స్ లెప్రసీ మరియు టి.బి నియంత్రణ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ సందర్శించడం జరిగినది.ఈ సందర్భంగా లెప్రసీ , టి.బి, కేసులకు సంబంధించి రిజిస్టర్లను తనిఖీ చేయడం చేయడం జరిగినది.ల్యాబ్ రికార్డులను,గళ్ళ పరీక్షలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆశలకు ఏఎన్ఎం లకు , ఎం.ఎల్ హెచ్. పి లకు లెప్రసీ వ్యాధి పట్ల, టిబి వ్యాధిపట్ల అవగాహన కల్పించారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పలు రికార్డులను, పరికరాలను ఎలా నిర్వహించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ పూర్ణ లత, డి.పి.ఎం.వో మణి,జాన్ పి.హెచ్.ఎన్ జీవ కళ సూపర్వైజర్ చిన్నమ్మ, ఎల్.డి.సి ఉమాపతి, ల్యాబ్ టెక్నీషియన్ అజార్, ఫార్మసిస్ట్ జయలక్ష్మి, స్టాఫ్ నర్స్ ప్రసన్న, కుమార్ , ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గీత కులాలకు దరఖాస్తుకు రేపటితో ముగియనున్న గడువు......

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 4.



గీత కులాలకు కేటాయించిన మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి బుధవారం సాయంత్రం ఐదు గంటల లోపు గడువు ముగిస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి జిల్లా కల్లుగీత కులాలకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తూ తిరుపతి జిల్లాకి 23మద్యం దుకాణాలు కేటాయించడం జరిగింది. సదరు దుఖాణలకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ5- 02- 2025 సాయంత్రం 5గంటలు సమయంతో గడువు ముగియనుంది. ఆసక్తి కలిగిన వారు రెండు లక్షల రూపాయలు దరఖాస్తు రుసుముతో ఆన్లైన్ ద్వారా, లేదా నాయుడుపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, స్టేషన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి ప్రత్యేక పూజలు





కాణిపాకం ,ఫిబ్రవరి 4 స్వర్ణ సాగరం

రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి ప్రత్యేక పూజలు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ప్రధాన దేవాలయం కళ్యాణ వేదిక నందు మంగళవారం రథసప్తమి సందర్భంగా సూర్యదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్య నమస్కారాలు నిర్వహించడం జరిగింది, అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు సూర్య దేవుడికి ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది , శ్రీ స్వామి వారి దేవస్థానం ప్రధాన దేవాలయం నందు రథసప్తమి సందర్భంగా ఉదయం ప్రత్యేక అభిషేకము , స్వామివారి ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఉభయదారులు కీ??శే నాదముని నాయుడు వారి కుటుంబ సభ్యులు కాకర్లవారి పల్లి చెందిన వారు నిర్వహించారు,శ్రీ స్వామి వారి అనుబంధం దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత వరసరాజు స్వామివారి ఆలయలో రథసప్తమి సందర్భంగా శ్రీ వరదరాజ స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు ఉన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జపాన్-ఎహైమ్ రాష్ట్ర ప్రతినిధుల బృందం





శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఫిబ్రవరి 04, 2025:

పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా జపాన్‌లోని ఎహైమ్ రాష్ట్రానికి చెందిన 25 మంది ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శ్రీసిటీని సందర్శించింది. గవర్నర్ టోకిహిరో నకమురా నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రత్యేకతలు, వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ పరిశ్రమల ఉనికి గురించి వివరించారు. ఎహైమ్ కు చెందిన వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల తయారీ పరిశ్రమ యూనిచార్మ్ సహా 30 కు పైగా జపాన్ కంపెనీల ఏర్పాటుతో దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పరిశ్రమల కేంద్రంగా శ్రీసిటీ అవతరించిందని చెప్పారు. గవర్నర్ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల అనుకూల విధానాలను డా. సన్నారెడ్డి హైలైట్ చేశారు. వేగవంతమైన అనుమతులు, రంగాలవారి నిర్దిష్ట ప్రోత్సాహకాలు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' తదితర అంశాల గురించి వివరించారు. శ్రీసిటీలో పరిశ్రమల స్థాపనతో బలమైన ఉనికిని చాటాలంటూ ఎహైమ్ రాష్ట్ర పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. పర్యటనలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడి అవకాశాలు, శ్రీసిటీ సమగ్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అంశాలపై ప్రతినిధి బృందం చురుగ్గా చర్చలు జరిపింది. ప్రపంచ శ్రేణి పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేయడంలో యాజమాన్య కృషిని అభినందించిన గవర్నర్ నకమురా, శ్రీసిటీలోని విశాల స్థలం, అద్భుత మౌళిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనువైన పారిశ్రామిక వాతావరణాన్ని ప్రశంసించారు. శ్రీసిటీలో ఉన్న జపనీస్ పారిశ్రామిక ప్రవాస సిబ్బంది పట్ల కనబరుస్తున్న శ్రద్ధను కొనియాడుతూ, శ్రీసిటీతో బలమైన వ్యాపార బంధం కోసం తాము ఎదురు చూస్తున్నామని వ్యాఖ్యానించారు. ప్రతినిధి బృందంలో ఎహైమ్ అసెంబ్లీ ఛైర్మన్ హిరోమాసా మియాకే తో పాటు ప్రభుత్వం, బ్యాంకింగ్ రంగం, వివిధ వ్యాపార సంఘాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీసిటీ అధునాతన మౌళిక వసతులను వీక్షించిన ప్రతినిధులు, డైకిన్ ఏసీల తయారీ పరిశ్రమను సందర్శించి, అక్కడ కార్యకలాపాలను పరిశీలించారు. ప్లాంట్ అధికారులతో చర్చించారు. కాగా, సుమిటోమో వంటి ప్రధాన సంస్థల ఉనికితో నౌకా నిర్మాణం, కాగితం తయారీ, రసాయనాలు, ఖచ్చితత్వ యంత్రాల తయారీకి ఎహైమ్ రాష్ట్రం ప్రధాన కేంద్రంగా ఉంది. ప్రపంచ సుస్థిరత లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక శక్తి, అధునాతన పరికరాల తయారీలోనూ ఈ రాష్ట్రం మంచి పురోగతిని సాధిస్తోంది.

# బిపి టి 5204 వరి పైరు పై పాము పొడ నివారణ చర్యలు



ఎడిఎ రాజ్ కుమార్

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 4

బిపిటి 52 04 వరి పైరుపైపాము పొడ తెగులు వ్యాపించి ఉందని వాటికి సరైన నివారణ చర్యలు తీసుకోవాలని ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ కుమా ర్ సూచించారు ముంగల దొరువు గ్రామం, సౌత్ ఆములూరు గ్రామాలలోమంగళవారం వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండలంనిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్ , గ్రామ వ్యవసాయ సహాయకులు కావేరి,కుసుమ మరియు రైతులు పాల్గొనడం.జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయవ్యవసాయసంచాలకులు రాజకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు బిపిటి 5204 వరి రకాన్ని సాగు చేస్తున్నారని దానికి పాముపొడ తెగులు ఆశించి ఉందని. ముందుగానే దీనిని నివారణ చేసుకుంటే దిగుబడులు తగ్గకుండా రైతులు మంచి లాభాలు గడించవచ్చని ఆయన తెలియజేశారు. ఈ పాము పొడ తెగులు ఆకుల పైనమరియు కాండం పైన ఆశిస్తుందని%ఓ% పాము పొడల్లాగా మచ్చలు ఏర్పడి ఆకులు కాండము ఎండిపోతాయని తెలియజేసినారు ఈ తెగులు నివారణ కోసము పంట వేయకముందే విత్తన శుద్ధి కార్బెండిజంతో చేసుకోవాలని తెలిపారు. ఈ తెగులు పంట పైన పిలకలు పెట్టే దశలోనూ వెన్ను తీసే దశలోనూ వస్తుందని ఆయన తెలియజేశారు. దీని నివారణ కోసం రసాయన తెగులు మందులు హేక్సకోనోజోల్ 2 మి. లీ లేక ప్రొపికానోజోలు 1మి. లీ లేక వాలి డామైసిన్ 2 మి. లీ లీటర్ నీటికి చొప్పున కలిపి ఒక ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేయాలని ఆయన తెలియజేశారు. తెగులు తీవ్రత ను బట్టి ప్రతి 15 రోజులు కు ఒకసారి మందులు మార్చి మార్చిపిచికారీ చేసుకోవాలని అయన తెలిపారు. మండలవ్యవసాయ అధికారి శిరీషరాణి మాట్లాడుతూ పంట పండిన తర్వాత కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకోవాలంటే తప్పనిసరిగా రైతు ఈ క్రాపింగ్ ఈకేవైసీ చేసుకొని ఉండాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రమణమ్మ పాల్గొన్నారు.

# పిఇఎస్ ఆసుపత్రి నందు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం



స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 4 :

కుప్పం పిఇఎస్ ఆసుపత్రి నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము పురస్కరించుకొని క్యాన్సర్ అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఇ ఎస్ నర్సింగ్ కళాశాల ఎస్ ఎన్ ఎ, ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులచే స్టాల్స్ ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధి చికిత్సలు కోలుకునే అవకాశాల గురుంచి, మనలో ఎన్నో అపోహలు భయాలు ఉన్నాయని, అత్యాధునికమైన కొత్త చికిత్సా విధానాలు అందుబాటులో వున్నా అనేక రూపాల్లో క్యాన్సర్ విజృంభిస్తూనే ఉందని, అలాగే క్యాన్సర్ వయసు పైబడిన వారికే కాకుండా వయసుతో నిమిత్తం లేకుండా అనేకమంది బాధపడుతున్నారని, కొన్ని వంశపారంపర్యంగా సంక్రమిస్తుందనని తెలియజేసారు. అలాగే అకారణంగా బరువుతగ్గడం, ఆకలి మందలించడం, అకస్మాత్తుగా జీవనశైలిలో రుగ్మతలు కలగడం, రోగనిరోధక శక్తి మందగించడం వంటి లక్షణాలు వున్నపుడు వైద్యులను సంప్రదించాలని తెలియజేసారు. రేడియోథెరపీ చికిత్సల ద్వారా వ్యాధి తీవ్రతను అదుపుచేయవచ్చుననితెలియజేసారు. సమాజంలో ప్రతి వ్యక్తి క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలనితెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా? ర్యాలీ సుబ్బా రావు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా? అభిరామి, వైస్ ప్రిన్సిపాల్ డా% డానియల్ అరుణ్ కుమార్, వైజర్ శ్రీదేవి, కో-ఆర్డినేటర్ మిస్టర్ మెల్విన్ డేవిడ్, ఆర్గనైజర్ సుమితాదేవి, నర్సింగ్ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

# గుండె పోటు పట్ల అప్రమత్తంగా ఉందాం



-డాక్టర్ విజయలక్ష్మి

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

గుండె పోటు వచ్చినపుడు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మంగళవారం గుండె పోటు లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం... ఆకస్మిక ఆయాసం, గుండెదడ... స్పృహ కోల్పోవడం గుండె పోటు లక్షణాలు అన్నారు. గుండె పోటు వచ్చిన మొదటి గంటలో 108కి ఫోన్ చేస్తే వారు సమీపంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్తారన్నారు. వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి... మొదటి గంటలోనే 45వేలు విలువ చేసే టెనెక్టెప్లెస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడాతరని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. అన్ని సర్వజన ఆస్పత్రుల్లో లేదా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉంటాయని కూడా ఆమె తెలియచేశారు. గుండె పోటు వచ్చినపుడు మొదటి గంట చాలా కీలకమని... ప్రాణాలు కాపాడుకోవడానికి గుండె పోటు బాధితులు ఈ వైద్య సేవలు వినియోగించు కోవాలని డాక్టర్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో ఆర్ఎంవో డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు

# ఎంజీఎం హాస్పిటల్ లో ఘనంగా రథ సప్తమి వేడుకలు.



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజిఎం హాస్పిటల్ లో మంగళవారం రథ సప్తమి వేడుకలను హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనములతో హెూమం కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. మయూర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సూర్య భగవానుని ప్రార్థించానని తెలిపారు. శ్రీకాళహస్తి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం హాస్పిటల్ స్థాపించడం జరిగిందని అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందుబాటులో వుంటాయని, ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీ ల ద్వారా పూర్తి ఉచితం గా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో వుంటాయని ఈ అవకాశాన్ని శ్రీకాళహస్తి మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగ పరచుకొనగలరని తెలిపారు. ఈ రథ సప్తమి వేడుకల్లో హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ వివేక్ చైతన్య డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పుణ్యం కోసం పుష్కరానికి వెళితే ఇంటికి కన్నం పెట్టిన దొంగలు





స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని డిగ్రీ కళాశాల గ్రౌండ్ సమీపంలో శ్రీకాళహస్తి- పిచ్చాటూరు రోడ్డు మార్గంలో మెడికల్ షాప్ నిర్వహించుకునే మోహన్ ఇంటిలో చోరీ జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మెడికల్ షాప్ నిర్వహించుకుంటున్న మోహన్ ఆర్ఎంపి డాక్టర్ కూడా ఇతను జనవరి 30వ తారీఖున కుటుంబంతో కలిసి పుణ్యం కోసం పుష్కరానికి వెళ్ళాడు. కుంభమేళా నుంచి మూడవ తారీకు సోమవారం సాయంత్రం తిరిగి వచ్చాడు.ఇతను వచ్చేసరికే తన ఇంట్లో దొంగతనం జరిగిందని చుట్టుపక్కల వారు రెండవ తారీఖునే అతను ఇంటి తలుపులు పగలగొట్టి దొంగతనం చేశారని మోహనకు శర్వాణి ద్వారా తెలియజేశారు. ఆదివారం రోజే మోహన్ పోలీసులకు శరవాణి ద్వారా ఫిర్యాదు చేయడంతో టూటౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.సోమవారం సాయంత్రం మోహన్ ఇంటికి వచ్చి చూసుకోగా గుండెలు బాదుకున్నాడు. 50వేల రూపాయలు నగదు, ఆరు సవర్ల బంగారం, ఒక కేజీ పైగా వెండిని అపహరించుకొని వెళ్లిపోయినట్లు తెలిపారు.

# రాష్ట్ర మంత్రి వై సత్య కుమార్ యాదవ్ కీ ఘన స్వాగతం పలికిన కోలా ఆనంద్

స్వర్ణ సాగరం - శ్రీకాళహస్తి



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య, విద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ని తిరుపతి అంతర్జాతీయ విమానా శయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరి ంచి కోలా ఆనంద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలుతో మంత్రి ని సన్మానించారు. ఈ స్వాగత కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జాతీయ క్యాన్సర్ దినోత్సవం కార్యక్రమం



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 4:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం తీర్థం పిహెచ్సి నందు జాతీయ కేన్సర్ దినోత్సం సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా అందరూ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కచ్చితంగా చేసుకోవాలని, అనుమానం ఉన్నవారిని జి జి హెచ్ ఆస్పేటల్ కు రెఫర్ చేస్తామని తెలిపారు. అలాగే హెచ్ ఈ కాంతమ్మ మాట్లాడుతూ పొగాకు , ధూమపానం, మద్యపానం వల్ల వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని వివరించడం జరిగింది.ఈకార్యక్రమంలో శ్రీదేవి , రాజారెడ్డి ఎమ్మెల్ బి హెచ్ ఎస్ , ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.

# రథసప్తమి సందర్బంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 4

బంగారుపాళ్యం మండల పరిధిలోని తిమ్మోజిపల్లి గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు రథసప్తమి సందర్భంగా మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకము మరియు స్వామివారి ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఉభయదారులు రాజేంద్ర నాయుడు, నరసింహులు నాయుడు,రామూర్తి నాయుడు,ప్రభాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,ప్రసాద్ రెడ్డి,దేవేంద్రుడు లు నిర్వహించారు మండలంలోని భక్తులు తిమ్మోజిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు

# వరి పంటను ధ్వంసం చేసిన ఏనుగుల మంద

బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.ఫిబ్రవరి 4



బంగారుపాళ్యం మండల పరిధిలోని రాగి మానుపెంట పంచాయతీ రాళ్ల వంక నందు సోమవారం రాత్రి ఏనుగుల మంద చిన్నమ్మకు చెందిన ఒక ఎకరా వరి పంటను తొక్కి ధ్వంసం చేసినట్లు బాధితరాలు చిన్నమ్మ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంట నాటేందుకు 20 వేల రూపాయల పైన ఖర్చు అయిందని వరి పంట పూర్తిగా ధ్వంసం అవడంతో వరి పంటకు తగ్గ నష్టపరిహారం అందించాలని ఆమె కోరారు ఫారెస్ట్ అధికారులు వరి పంటను పరిశీలించి పంటకు తగ్గ పరిహారం అందిస్తామని అన్నారు

# విద్యార్థిని విద్యార్థులకు అల్.ఇన్.వన్ స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన కలెక్టర్

### జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ

**ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:**



కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకయమ్మ, యస్.సి.యస్.టి, బిసి వసతి గృహములలో చదువుకొనుచున్న 2006 మంది పదవ తరగతి విధ్యార్థిని విద్యార్థులకు అల్.ఇన్.వన్ స్టడీ మెటీరియల్ ( తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం ) బుక్స్ ను వారి చేతుల మీదగా పంపిణి చేయటం జరిగినది. సంక్షేమ వసతి గృహములలో చదువుకొనుచున్న పదవ తరగతి విధ్యార్థిని విద్యార్థులు సాంఘిక సంక్షేమ శాఖ లో మొత్తం 57 వసతి గృహములలో 979 (తెలుగు మీడియం 181, ఇంగ్లీష్ మీడియం 798) మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు చదువుచున్నారు. గిరిజన సంక్షేమ శాఖ లో మొత్తం 12 వసతి గృహములలో 318 (తెలుగు మీడియం 66, ఇంగ్లీష్ మీడియం-252) మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు చదువుచున్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ లో మొత్తం 46 వసతి గృహములలో 709 (తెలుగు మీడియం 49, ఇంగ్లీష్ మీడియం 660) మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు చదువుచున్నారు. ?ఈ విధముగా సంక్షేమ శాఖలలో మొత్తం 115 వసతి గృహములలో 2006 (తెలుగు మీడియం 296, ఇంగ్లీష్ మీడియం 1710) మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు చదువుకోనుచున్నారు. వీరికి అల్.ఇన్.వన్ స్టడీ మెటీరియల్ రూ.260 చొప్పున రూ.5,21,560 విలువ గల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మెటీరియల్ పంపిణి చేయటం జరిగినదని. ఈ కార్యక్రమములో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుచూ ప్రకాశం జిల్లా లోని వసతి గృహములలో చదువుకొనుచున్న విధ్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం సాదించే విధముగా ప్రతి యొక్క వసతి గృహ సంక్షేమాధికారి సహాయ సంక్షేమాధికారులు కృషి చేయాలని ప్రస్తుతం సి, డి గ్రేడ్ లలో ఉన్న ప్రతి విద్యార్థి ఎ, బి గ్రేడ్ సాధించే విధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం యస్.సి,యస్.టి, బిసి వసతి గృహములలో చదువుకొనుచున్న 2006 మంది పదవ తరగతి విధ్యార్థిని విద్యార్థులు అందరు 2024-25 పదవ తరగతి పరీక్షలు తప్పని సరిగా హాజరు కావాలని ఎ ఒక్క విద్యార్థిని, విద్యార్థి కుడా డ్రాప్ అవుట్ కాకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించియున్నారు. ఆదేవిధముగా అందరు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి తదుపరి పై చదువుల కొరకు కాలేజీలలో చేరేవిధముగా చర్యలు తీసుకొని, సంబంధిత వసతి గృహ సంక్షేమా ధికారులు వాటి వివరములను సేకరించి సంచాలకులు సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయమునకు సమర్పించవల సిందిగా తెలియజేయటమైనది. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకయమ్మ మాట్లాడుతూ వసతి గృహములలో చదువుకొనుచున్న విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం సాధించి ప్రకాశం జిల్లా ను 2024-25 పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రం లోనే మొదటి స్థానం లో ఉండేవిధముగా కృషి చేయాలని తెలియజేయటమైనది. ఈ కార్యక్రమములో యన్.లక్ష్మా నాయక్, డిప్యూటీ డైరెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ, యం.అంజలా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధికారిత అధికారి, వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమీషనర్, ఒంగోలు, కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్, టి.లింగయ్య సహాయ సాంఘిక సంక్షేమాధికారి ఒంగోలు వసతి గృహ సంక్షేమాధికారులు డి.అంకబాబు, యం.అరుణ, కె.శ్రీ లత, డి.దుర్గ లక్ష్మీ , టి.ధన లక్ష్మీ, వెంకట్ రావు వారు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో లక్షల గొంతులు వేల డప్పులు పత్రికలు ఆవిష్కరణ



**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:**

కురిచేడు మండలంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆశీస్సులతో దర్శి నియోజకవర్గ గూడూరి యోగేశ్వరరావు మాదిగ, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు దొరేపల్లి రామయ్య నాయకత్వంలో వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం ఉద్దేశించి మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ , (మాజీ ప్రకాశం జిల్లా మాదిగ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి) కంభంపాటీ జోసెఫ్ నేతృత్వంలో పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఫిబ్రవరి 7వ తేదీన జరుగు సమావేశానికి మండలంలోని మాదిగలందరూ తన వద్ద ఉన్న కుల వృత్తి డప్పును తీసుకుని ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం వీహెచ్పీఎస్ అధ్యక్షుడు కంభంపాటి అనిల్ మాదిగ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వికలాంగులకు 6000 పింఛన్ ఇప్పించిన ఘనత వికలాంగుల ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ కు దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు అంబటి వెంకటేశ్వర్ రెడ్డి ,విద్యార్థి సంఘం నాయకులు కంభంపాటి సాయన్న ప్రశాంత్, కంభంపాటి బాబురావు, లక్క పోగు ఫ్రాన్సిస్ కంభంపాటి ప్రేమ్ రాజ్, ఎల్.అబ్రహం, కోట వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# నీరుకట్టు మస్తానయ్య జీవితం ఆదర్శప్రాయము



### జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్

**పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 04.**

స్వర్గీయ కామ్రేడ్ నీరుకట్టు మస్తానయ్య జీవితం ఆదర్శప్రాయమని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ అన్నారు. స్వర్గీయ కామ్రేడ్ నీరుకట్టు మస్తానయ్య 26వ వర్ధంతిని పామూరు పట్టణంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. కామ్రేడ్ నీరుకట్టు మస్తానయ్య కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆకుపాటి వెంకటేష్, నీరు కట్టు రసూల్, చాంద్ బాషా, ఇండ్ల నరసింహారావు, పుప్పాల రామ్మూర్తి పాల్గొని కామ్రేడ్ నీరు కట్టు మస్తానయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మస్తానయ్య కుటుంబసభ్యులతో కలిసి పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు డేవిడ్

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04.**



క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నల్లమడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా నల్లమడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు నల్లమడుగుల గ్రామంలోని పురవీధుల్లో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమడుగుల జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు డేవిడ్, ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు హమ్మద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశాజ్యోతి పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

### మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:**



ధర్మవరం, స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా వెబ్సైటు నందు జనవరి 31వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు బీసీ ఈ బీసీ వారికి 21 -60 సంవత్సరాల మధ్య ఉండాలి అని తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు చెందిన వారు అయి ఉండాలని జనరిక్ మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకోవడానికి బి ఫార్మసీ, డి ఫార్మసీ చేసిన వారు అర్హులని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రము, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్ మొదలగు డాక్యుమెంట్స్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మండ్లమురు మండలం లో ఎక్సైజ్ పోలీసుల దాడులు

### శంకరాపురం గ్రామం లో బెల్టు కేసు నమోదు

### బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

### ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు

**దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:**



దర్శి ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధి లోని 5 మండలాల పరిధిలోని 23 మద్యం షాపు లలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అవక తవకలు లేకుండా వ్యాపార నిర్వహణ జరుగుతుంది. ఎం ఆర్ పి రేట్ల కంటే ఎక్కువగా మద్యం అమ్మకాలు చేయడం గాని, వ్యాపార గంటల కంటే ముందు షాపులు తెరవడం గాని, రాత్రి 10 గంటల తర్వాత షాపులు తెరచి వ్యాపారం చేయడం గాని, షాపులలో లూజు గా మద్యం అమ్మడం గాని జరుగుట లేదు. కానీ గ్రామాల లో అక్కడక్కడ అనధికార మద్యం విక్రయాలు (బెల్టు షాపు) జరుగుతున్నట్లు మాకు సమాచారం ఉంది. వీటి పై ప్రతి రోజు దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రస్తుత మద్యం పాలసీ లో గత నాలుగు నెలల కాలంలో బెల్టు షాపులు పై దాడులు చేసి సుమారు 55 బెల్టు షాపు కేసులు నమోదు చేసి 55 మంది వ్యక్తుల పై కేసుల ను నమోదు చేయడం జరిగింది. సుమారు 615 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అక్రమ మద్యం అమ్మకాలను నిరోదించుటలో భాగంగా మంగళవారం దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు ఆధ్వర్యములో ముండ్లమూరు మండలములోని పోలవరం, శంకరాపురం గ్రామములో చేసిన దాడులలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న వెంకటేశ్వర్లు అను వ్యక్తి వద్ద నుండి 180 యం.యల్ పరిమాణము గల 10 సుమో క్లాసిక్ విస్కీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవటము జరిగింది. ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఖాసిం పీరా, నాగరాజు, సురేష్ బాబు ఖాసిం పీరాలు పాల్గొనటము జరిగినది. గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసి నట్లయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందివారు తెలిపారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# గుడ్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం సి ఎస్ పురం లోని బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులకు క్యాన్సర్ పై గుడ్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్,ఆర్ టి సి కండక్టర్ మంద్రు రమేష్ బాబు అవగాహన కల్పించారు. పోగాకు గుట్కా, అల్కహాల్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని అన్నారు. తల్లిదండ్రులకు ఇవి తీసుకోకుండా అవగాహన కలిగించాలని విద్యార్థులకు తెలిపారు. క్యాన్సర్?ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సాహించడమే ఈ దినోత్సవం ప్రాముఖ్యతని హెల్తీ లైఫ్?స్టైల్?తో క్యాన్సర్? కేసులను నిరోధించవచ్చని అన్నారు.ప్రతి సంవత్సరం క్యాన్సర్? డేని ఒక్కో థీమ్?తో చేస్తారని ఈ ఏడాది 'యునైటెడ్ బై యూనిక్' అనే థీమ్?ని అంశం గా తీసుకోని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రమాద కారకాలను తగ్గించడం వల్ల 30 నుంచి 50 శాతం క్యాన్సర్?లను నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిందని అన్నారు. బయటతినే ఫుడ్స్, సింథటిక్ కలర్స్, అన్?హెల్తీ ఫుడ్ క్యాన్సర్ కారకాలను పెంచుతుంది కాబట్టి తినే ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్? ప్రోటీన్లతో నిండి ఆహారం ఉండేలా చూసుకోవాలని అన్నారు. రోజు పౌష్టికాహారం తీసుకుంటూ యోగ, మెడిటేషన్, వ్యాయామం చేయాలని సంపూర్ణ ఆరోగ్యం అనేది బంగారు బాల్యం ఒకటని విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా రథసప్తమి మహోత్సవ వేడుకలు



### పల్లకి సేవలో పాల్గొన్న కొండిశెట్టి వెంకటరమణయ్య

**పామూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04.**

పామూరు పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రుక్మిణి సత్యభామ సమేత మదన వేణుగోపాలస్వామి దేవస్థానంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆదేశాలతో రథసప్తమి మహోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తొలుత ఆలయంలో మూల విరాట్ కు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి వేదమంత్రాలు మేళ తాళాల మధ్య ఆలయము చుట్టూ స్వామివారిని ఊరేగించారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, మెంటా నరసింహారావు, పిడుగు శీను, బండ్ల నారాయణ, వాయునేని రాఘవ, వరికూటి హనుమంతు, జమకాల నరేష్, అపద్దర్మ పాలకమండలి, భక్తులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**కురిచేడు, స్వర్ణ సాగరం, జనవరి 04:**

కురిచేడు మండలం, పొట్లపాడు గ్రామం సమీపము వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల లోకి వెళితే దొనకొండ మండలం, బాదాపురం గ్రామానికి చెందిన వైదన మరియదాసు తన ద్విచక్ర వాహనంపై బాదాపురం నుండి విజయవాడకు వెళుతుండగా కురిచేడు మండలంలోని పొట్లపాడు గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి మరియదాస్ కు కుడికాలు ఎముక విరిగింది. ఇది గమనించిన అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు వెంటనే108 కి సమాచారం ఇవ్వగా దొనకొండ 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ ఎం ప్రసాద్ రావు, ఇఎంటి ఎన్ ప్రసాద్ అతనికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసంవినుకొండకు తరలించినట్లు సమాచారం.

# క్యాన్సర్ పై అవగాహన

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**



తొట్టంబేడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లహరి ఆధ్వర్యంలో క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు సాయి పూజ, లహరిలు మాట్లాడుతూ.. డయాబెటిస్, బీపీ లతోపాటు క్యాన్సర్ కేసులు కూడా ఎక్కువ అవుతున్నాయి అన్నారు. అందువలన ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి పరీక్షలు చేయించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

స్వర్ణసాగరం



# క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన ర్యాలీ




### ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:

ధర్మవరం, క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కొరకు తమ ర్యాలీని నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెండెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణంలోని పలు వీధులు గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారముగా ఏర్పడి క్యాన్సర్ వ్యాధి నుండి ఎటువంటి వైద్య చికిత్సలు పొందవచ్చును, నివారించవచ్చును అన్న విషయంపై వారు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం డాక్టర్ మాధవి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా క్యాన్సర్ వ్యాధిపై తప్పక అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. మహిళలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. వీటి నిర్మూలనకై టీకాలు వేయించుకోవాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తులు వాడరాదని ప్రాథమిక దశలోనే స్క్రీనింగ్ ద్వారా తెలుసుకొని తగిన వైద్య సేవలు పొందాలని తెలిపారు. డాక్టర్లు నజీర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సెల్వియా సల్మాన్, యూపీహెచ్‌ఎస్సి మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్య పరిష్కరించిన మంత్రి సత్య కుమార్

**ఇకపై పింఛన్ల పంపిణీ ఉదయం 7 గంటల తర్వాతే పంపిణీ చేసేలా వెలుసుబాటు**

**మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:



పింఛన్లు పంపిణీ తెల్లవారుజామున 5 గంటల నుండే ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇబ్బంది పడుతున్న సచివాలయ ఉద్యోగుల సమస్యను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిష్కరించారు. తెల్లవారుజామునే పంపిణీ చేయాలన్న నిబంధనల కారణంగా సచివాలయ సిబ్బంది ప్రమాదాలకు గురవుతున్నారని, మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వి బి భాస్కర్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఇకపై పింఛన్ల పంపిణీ ఉదయం 7 గంటల తర్వాతే చేయాలని ప్రకటించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. తాము సమస్య చెప్పిన వెంటనే స్పందించి దానిని పరిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కి సచివాలయ ఉద్యోగుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# దేనాభిరామ రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 4:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండల కంభంపల్లి పంచాయతీ దాసర్లపల్లి కార్వేటి కొండ ధ్యానాభిరామ రథ సప్తమి వేడుకల్లో పాల్గొన్న పలమనేరు శాసనసభ్యులు శ్రీ ఎన్ అమరనాథ్ రెడ్డీ సతీమణి రేణుకా రెడ్డీ మరియు మండల పార్టీ అధ్యక్షులు బి ఎమ్ రాధ కిషోర్ మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# రహదారి భద్రత వారోత్సవాలు






స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

రహదారి భద్రత మాసోత్సవాల లో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని కోకో కోల ప్లాంట్ వర్ధ డ్రైవర్ల కు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమ ం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ....కోకో కోలా కు సంబంధించిన వాహనాలు నడిపే డ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించాలని, ఇప్పుడు కోకో కోల వద్ద ఆరు వరసల రహదారి వచ్చినందున వాహనాలు చాలా వేగంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి పరిస్థితుల్లోనూ రోడ్డును ఒకవైపు నుంచి ఇంకోవైపుకి దాటడానికి ప్రయత్నించకూడదని తెలిపారు. అలాగే వాహనాలు కంపెనీ ముందు హైవే మీదుగా పార్కింగ్ చేయరాదని అలా చేసిన ఎడల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిపై చర్యలు తీసుకుంటామని తెలి పారు. ఉత్తమ్ డ్రైవర్లకు బహుమతి ప్రధానం చేశారు. డ్రైవర్లు అందరిచే రహదారి నియ మ నిబంధనలుపాటిస్తామని ప్రమాణం చేయించారుకోకో కోల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకులు ప్రకాష్ రెడ్డి సోదరులు

**రోడ్డు లేక స్కూల్ పిల్లలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోలేదు**

**చాపట్ల రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**మూడు నెలల్లోనే రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులు తీర్చామన్న సునీత**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:



నిర్మాణంలో ఉన్న రోడ్డు నిలిపివేసి చిన్నపిల్లలు, రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోని నాయకులు తోపుదుర్తి సోదరులు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం మరూరు గ్రామ జాతీయ రహదారి నుంచి చాపట్ల వరకు నూతనంగా నిర్మించిన 2.80 కిలోమీటర్ల తారు రోడ్డును ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ ఆమెకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా రోడ్డు లేక స్కూల్ కు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయానికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 2.80కిలోమీటర్ల తారు రోడ్డుతో పాటు నాలుగు కల్వర్టులు నిర్మించేందుకు 1కోటి 60లక్షలు మంజూరు చేశామన్నారు. 2019లో పని మొదలు పెట్టి మెటల్ రోడ్డు పూర్తి చేశామన్నారు. ఇక మిగిలిన పని చేసే సమయంలో వైసీపీ అధికారం లోకి రావడం ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. అయితే పెండింగ్ లో ఉన్న పని పూర్తి చేయాల్సింది పోయి రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. మళ్లీ ఇక్కడ విద్యార్థులు, రైతులకు ఇబ్బందులు మొదలయయ్యాన్నారు. ఎన్నికల ముందు తాను వచ్చినప్పుడు ఈ సమస్య నా దృష్టికి వచ్చిందన్నారు. అందుకే అధికారంలోకి రాగానే నిధులు విడుదల చేయించి మూడు నెలల్లోనే మొదలుపెట్టి పని పూర్తి చేశామన్నారు. ఈ రోజు గ్రామస్థుల ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. 2019 ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డిని గెలిపిస్తే వారు అభివృద్ధి చేయకపోగా ప్రజల్ని ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే గత ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# మంత్రి నారా లోకేష్ దృష్టికి ధర్మవరం సమస్యలు

**మంత్రి లోకేష్ ను కలిసిన పరిటాల శ్రీరామ్**

**చేనేతలు, హాకీ గ్రౌండ్, ఎంజేపీ పాఠశాల సమస్యల్ని వివరించిన శ్రీరామ్**

**శిల్క్ రాయితీ పథకం అమలుకు శ్రీరామ్ విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:



ధర్మవరంలో చేనేతలు, విద్యార్థులు, హాకీ క్రీడాకారుల సమస్యల్ని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని మంత్రి నివాసంలో మంగళవారం లోకేష్ ను శ్రీరామ్ కలిశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజాసమస్యలు, ఇతర వాటి గురించి చర్చించారు. మంత్రి లోకేష్ కి పలు అంశాలపై శ్రీరామ్ వినతి పత్రాలు అందజేశారు. ఇందులో ముఖ్యంగా శిల్క్ రాయితీ అంశాన్ని ప్రస్తావించారు. చేనేత పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ హ్యాండ్ లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా శిల్క్ పై రాయితీ అందేదన్నారు. దీని వలన ధర్మవరంలో ప్రతి చేనేత కార్మికునికి ఉపయోగపడేదన్నారు. ఈ పథకం వర్తిస్తే చేనేతతో అనుబంధంగా ఉన్న డైయింగ్, శిల్క్ మర్చంట్స్, రీలర్స్, ట్విస్టర్స్, వైండింగ్ మొదలైన అన్ని విభాగాలకు ఉపాధి లభిస్తుందన్నారు. వేలాది మంది చేనేతలకు ఉపయోగపడే ఈ పథకాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలుపరచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హాకీ ఆస్ట్రో టర్ఫ్ గ్రౌండ్, హాకీ అకాడమీ మంజూరు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణంలో 1954 సంవత్సరం లో ధర్మాంభ అథ్లెటిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది హాకీలో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో రాణించారన్నారు. అంతే కాకుండా ఇక్కడ జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలు కూడా జరుగుతున్నాయన్నారు. హాకీ అంటే ఏపీలో ధర్మవరం క్రీడాకారులే గుర్తొస్తారన్నారు. అందుకే హాకీని మరింత ప్రోత్సహించే విధంగా ధర్మవరం పట్టణంలో హాకీ ఆస్ట్రో టర్ఫ్ మైదానం, హాకీ అకాడమీని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ.. వెంటనే శాప్ ఛైర్మన్ ని కలిసి అన్ని అంశాలు వివరించాలని.. త్వరలోనే ధర్మవరంలో హాకీకి ఒక మంచి గ్రౌండ్ నిర్మాణం చేపడుదామని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం సమీపంలోని రేగాటిపల్లిలో ఉండాల్సిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రస్తుతం బత్తలపల్లిలో నిర్వహిస్తున్నారని.. ఇక్కడ అందుకు తగిన విధంగా మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఎస్సీ, బీసీ విద్యార్థులు సుమారు 360మంది ఉన్నారని.. అందుకు తగిన విధంగా బత్తలపల్లిలో సౌకర్యాలు లేవన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలతో పాటు విద్యకు సంబంధించిన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిటాల శ్రీరామ్ చెప్పిన అన్ని అంశాల మీద మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# వేల గొంతులు లక్షల డప్పులు విజయవంతనికై తరలి రండని పిలుపు నిస్తున్న

### డా. సామ్రాట్ మధు మాదిగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 04




నవయుగ అంబేద్కర్, మహా జనుల వైతాళికులు మహా జననేత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. ఫిబ్రవరి 7 న, హైద రాబాద్, ఎల్ బి స్టేడియం దగ్గర ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహం ను ంచి నెక్ లెస్ రోడ్డు లోని అంబేద్కర్ పెద్ద విగ్రహం వరకు జరగనున్న ర్యాలీ లక్షల డప్పులు వేల గొంతులుకి మాదిగల సాంస్కృతిక డప్పులు భారీ ప్రదర్శన ర్యాలీ విజయవంతానికై శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహం ముందు డప్పుల దండోరావేసి ఇంటికి ఒక్కరు ఊరికి రెండు వాహనాలతో వేలాది మంది తరలి రావాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. సామ్రాట్ కే. బి. మధు మాదిగ పాల్గొని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యం.యస్.పి జిల్లా గౌరవాధ్యక్షులు యన్. ఆర్. నరసింహులు, మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు ఏ.గంగాధర్, మండల అధ్యక్షులు ముత్యాలు, తాలూకా వెలుగు యంఈ ఎఫ్ అధ్యక్షులు రోళ్ల మంజునాథ్ మాదిగ, డప్పు కళాకారులు ముద్దప్ప, ముద్దరంగప్ప,ఆదర్శ్, చౌడప్ప, మూర్తి, రంగనాథ్, మహేంద్ర, మహిళా నాయకులు కదిరమ్మ, పూజకుమారి, సుమ మంజునాథ్ లక్ష్మమ్మ ,అంజక్క, గంగాదేవి, సరోజమ్మ, పట్టణ నాయకులు మారుతీ, గంగాధర్, విజయ్, బాబీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన రథసప్తమి మహోత్సవ వేడుకలు

### అడ హక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 04:



ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో రథసప్తమి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా భక్తాదులు, అడ్డ హక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్, సభ్యులు, అర్చకులు, ఆలయ అధికారులు నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలిత చెన్నకేశవ స్వామి కు ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక అలంకరణను అర్చకులు కొనే రాచారులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించారు. ఒకే రోజున ఆలయం నుండి సూర్యప్రభ, శేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలకు ప్రత్యేక అలంకరణ గావించి పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఏడు వాహనాలకు ఉభయ దాతలుగా వ్యవహరించిన అందరినీ కూడా ఆలయ చైర్మన్, ఆలయ అధికారులు పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు. గత సప్తమి సందర్భంగా విరాళాలు ఇచ్చిన సేవాకర్తలకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నమయ్య సేవా మండలి వారు శిష్య బృందం ఆలపించిన కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశులు, అడ్డ హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్, అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం, భక్తాదులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నరూ.

# 123 ఎకరాల ప్రభుత్వ" గో" మేత పోరంబోకు భూమి ఆక్రమణ

**జనసేన ఇంచార్జ్ వినూతాకు తమ గోడు విన్నవించుకున్న కోబాక గ్రామస్తులు**

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి




శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, కోబాక పంచాయతీ రెవెన్యూ సర్వే నంబర్ 174 లో 123.5 ఎకరాలు ప్రభుత్వ గోవు పోరంబోకు భూమి ఉంది.ఈ భూమిలో దళితులు, రైతుల గోవుల మేత కొరకు ప్రభుత్వం కేటాయించింది. ఎన్నో ఏళ్లుగా రైతులు ఈ స్థలంలో పశు వులు, గొర్రెల మేత కొరకు ఉపయోగించుకునే వారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ స్థలాన్ని కబ్జాలు చేసి లక్షలకు అమ్ముకుని ఇల్లు నిర్మించుకున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా కొంత మంది ప్రభుత్వ స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించుకుని లక్షలకు అమ్ముకుని ఇళ్ళ నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్థులు, దళితులు శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా దృష్టికి తీసుకువెళ్లారు.. స్పందించిన ఆమె కోబాక గ్రామంలో ఆ ప్రభుత్వ భూమి ఉన్న ప్రదేశానికి వెళ్లి సందర్శించి అక్కడ రైతులు,దళితులు, మహిళలతో సమస్య గురించి నేరుగా తెలుసుకున్నారు. ఈ సర్వే నంబర్ 174 గోవు పోరంబోకు స్థలానికి గతంలో కూడా కబ్జాకు గురి అవుతుందని గౌరవ హై కోర్టు లో స్టే ఆర్డర్ కూడా ఉందని గ్రామస్థులు తెలిపారు.హై కోర్టు స్టే ఉన్నా కూడా కబ్జాలు చేసి దర్జాగా లక్షలకు అమ్ముకుని ఇళ్ళ నిర్మాణం చేస్తున్నారని గ్రామస్థులు వాపోయారు. తప్పకుండా వారి సమస్యను ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి, జిల్లా కలెక్టర్ కి, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సర్వే నంబర్ 174 లో ఉన్న 123.5 ఎకరాల ప్రభుత్వ "గో"మేత పోరంబోకు భూమిని సర్వే చేపించి కబ్జా కాకుండా చేసి రైతులకు , దళితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎదురెదురు కార్లు ఢీ..

## నలుగురికి తీవ్ర గాయాలు



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం కన్నలి గ్రామ హైవే ఫ్లై ఓవర్ పై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన తొట్టంబేడు మండలం లో చోటు చేసుకున్నది.. వివరాల్లోకెళితే ...నెల్లూరు జిల్లా కందుకూరు మండలం ఓగురు గ్రామానికి చెందిన మురళి తిరుపతిలో మేస్త్రి పని చేసుకొని జీవనం గడుపుతున్నాడు. తన స్వగ్రామంలో తమ్ముడు వివాహానికి హాజరై మంగళవారం తిరుపతికి తిరుగు ప్రయాణం అయ్యాడు. కన్నలి వద్దకు రాగానే వేలూరు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో కారు వెనక భాగం నుజ్జు నుజ్జు అయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మురళి (36), శ్యామల(30), హర్షిని (13) హర్షిత (13) గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కి క్షతగాత్రులను తరలించారు. ఈ సంఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దేవాలయానికి కూడా

## కుల వివక్షత చూపుతున్న గ్రామస్తులు





రోళ్ల స్వర్ణసాగరం ఫిబ్రవరి 04

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఓవైపు గ్రామాల్లో దళితులపై అంటరానితనాన్ని నిర్మూలించాలని రెవిన్యూ పోలీస్ యంత్రాంగం అవగాహన సదస్సు నిర్వహిస్తోంది.అయితే సత్యసాయి జిల్లా రొల్ల మండలం మల్లీనమడుగు గ్రామంలో అగ్ర వర్ణం కులస్తులు ఇప్పటికీ దళితులపై కుల వివక్షతను చూపుతున్నారని ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ముందు వాపోయారు పుట్టపర్తి కలెక్టరేట్ ఆఫీసులో నిర్వహించిన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా దండోరా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో మళ్ళిన మడుగు గ్రామానికి చెందిన దళిత నాయకులు కలెక్టర్ టిఎస్ చేతన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రంగరాజు, భూతరాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మా గ్రామంలో ఉన్న బసవేశ్వర స్వామి దేవాలయానికి తమలాపాకుల పూజలు నిర్వహించుకోవడానికి అగ్రవర్ణ కులస్తులతో అనుమతి అడగగా వారు ఇవ్వకుండా కుల వివక్ష చూపుతూ దళితులను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కావున అధికారులు వెంటనే స్పందించి మా గ్రామంలో నెలకొన్న అంటరానితనాన్ని నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రంగనాథ్, నాగన్న గ్రామస్తులు రామచంద్రప్ప, బూతురాజు, పరమేష్, కదిరేష్, తిమ్మరాయప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చలిపిండిపానకాలకు అంకురార్పణ

## రెండేళ్ల తర్వాత ప్రారంభం.

### ముడుపుకట్టిన గ్రామపెదకాపు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి..





కోవూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 4:

కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే చలిపిండిపానకాల ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. గ్రామ పెదకాపు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో ముడుపుకట్టారు. మంగళవారం సాయంత్రం స్థానిక శ్రీ వినాయకస్వామి, శ్రీ పోలేరమ్మ తల్లి, శ్రీ మహాలక్ష్మమ్మతల్లి, గ్రామదేవత పక్కేళమ్మతల్లి ఆలయంలో విశేషపూజలు చేసి శతాబ్దంగాగ్రామస్థులతో పూజలందుకొనే విష్ణుస్వరూపం రావి చెట్టుకు భక్తిశ్రద్ధలతో ముడుపుకట్టారు. గ్రామంలో ఎటువంటి అంటువ్యాధులు ప్రభలకుండా, ఎటువంటి అరిష్టాలు జరగకుండా శతాబ్దాల క్రితం నుంచి జరుగుతున్న వేడుకలు గత రెండు సంవత్సరాలు ఆగిపోయాయి. ఈ సంవత్సరం గ్రామంలో ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ పెదకాపు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుంచి మార్చి 9 వరకూ గ్రామంలోని శ్రీ పోలేరమ్మతల్లి, శ్రీ మహా లక్ష్మమ్మతల్లి, శ్రీ పక్కేళమ్మతల్లులకు చలిపిండిపానకాలు, చద్ది, విశేషపూజలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు పాల్గొని అమ్మవార్ల కరుణ, కృప కటాక్షాలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో భక్తులు కరేటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పామూరు గోపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి శ్రీహరిరెడ్డి, గోనెల నారాయణ, అబ్బయ్య, వాసిలి వెంకటేశ్వర్లు, గుడూరు వెంకటశేషయ్య. గుం టూరు వాసు, ఎడ్ల వెంకటరమణారెడ్డి, మన్నేపల్లి నాగేంద్ర బాబు, గోనెల. ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డీప్ సీక్ ఏఐకు షాక్..

## డేటా చోరీ ఆరోపణల నేపథ్యంలో నిషేధం




ఏఐ రంగంలో చాట్ జీపీటీకు ఇటీవల చైనాకు సంబంధించిన డీప్ సీక్ పరుగులు పెట్టించిన సంగతి అందరికీ తెలిసిందే. చాట్ జీపీటీకు ప్రత్యామ్నాయంగా డీప్ సీక్ ఆదరణ పొందుతుందని అందరూ అనుకున్నారు. అయితే డీప్ సీక్‌పై డేటా చౌర్యం ఆరోపణల నేపథ్యంలో నిషేధం విధించారనే వార్త టెక్ వర్గాల్లో సంచలనంగా మారింది. డీప్‌సీక్ ఆర్1, చైనీస్ ఏఐ మోడల్ ఇది చాలా తక్కువ వ్యవధిలో వేగంగా ప్రజాదరణ పొందింది. చైనాకు వినియోగదారుల డేటాను పంపిందనే ఆరోపణలపై ఇప్పుడు డీప్ సీక్‌పై నిషేధం విధించారు. గత వారం సిలికాన్ వ్యాలీలో సంచలనం సృష్టించిన ఏఐ సాధనం యూఎస్ అధికారులు భద్రతాపరమైన ప్రమాదాన్ని గుర్తించారు. టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ జాతీయ భద్రతా సమస్యలను చూసిన తర్వాత అధికారికంగా ప్లాట్‌ఫారమ్‌ను ఏ ప్రభుత్వ పరికరాల్లో ఉపయోగించకుండా నిషేధం విధించారు. ఈ నేపథ్యంలో డేటా గోప్యతా ప్రమాదాల కారణంగా చైనీస్ ఏఐ సాధనాలను పరిమితం చేయాలనే డిమాండ్లు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. డీప్‌సీక్ ఆర్1 కాకుండా టెక్సాస్ సంభావ్య ముప్పులుగా లేబుల్ చేసిప శఋశీష్ట్రశీఅస్త్రంష్ట్రబ, రెడ్ నోట్, లెమన్ 8లను నిషేధించింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ (సీసీపీ)తో ముడిపడి ఉన్నాయని ఆరోపించినందున, ఇది కీలకమైన యూఎస్ మౌలిక సదుపాయాలను రాజీ చేయగలదని గవర్నర్ అబాట్ పేర్కొన్నారు. సున్నితమైన వినియోగదారు డేటాను సేకరించేందుకు చైనా ఏఐ, సోషల్ మీడియాను ఉపయోగిస్తుందనే భయంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. అమెరికాలో ఇటీవల టిక్ టాక్ తన సేవలను వెనక్కి తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సమయంలో అమెరికా యూజర్లకు శఋశీష్ట్రశీఅస్త్రంష్ట్రబ బలమైన ప్రత్యామ్నాయంగా మారింది. దాదాపు 300 మిలియన్ల రోజువారీ యాక్టివ్ యూజర్‌లను కలిగి ఉన్న ఈ చైనీస్ యాప్ ఇప్పటికే చైనా, మలేషియా, తైవాన్‌లలో ప్రజాదరణ పొందింది. అయినప్పటికీ పెరుగుతున్న భద్రతా సమస్యల కారణంగా యూఎస్ అధికారులు ఇప్పుడు దాని కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. టిక్ టాక్ మాతృ సంస్థ బైట్ డ్యాన్స్‌కు చెందిన నిషేధిత యాప్ లెమన్ 8 ఇప్పటికే వినియోగదారు డేటాను దుర్వినియోగం చేస్తుందని ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

# టీ20ల్లో మోస్ట్ డేంజరస్ మాన్‌స్టర్స్ వీళ్లే..

## భారీ రికార్డ్ సృష్టించిన ముగ్గురు





టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ఆండ్రీ రస్సెల్ నిలిచాడు. అతను 5321 బంతుల్లో ఈ మైలురాయిని అందుకున్నాడు. ఏబీ డివిలియర్స్ (5985 బంతులు), గ్లెన్ మాక్స్‌వెల్ (5915 బంతులు) వంటి ప్రముఖ ఆటగాళ్లను అతను వెనక్కి నెట్టాడు. ఈ ఘనత సాధించిన ముగ్గురు ఆటగాళ్ల గణాంకాలను ఇప్పుడు చూద్దాం.. : ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు.

నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9000 పరుగుల మార్కును చేరుకున్న ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 1. ఆండ్రీ రస్సెల్ (5321 బంతులు): టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. 2. గ్లెన్ మాక్స్‌వెల్ (5915 బంతులు): ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు. టీ20 క్రికెట్‌లో 9000 పరుగుల మైలురాయిని దాటడానికి మాక్స్‌వెల్ 5915 బంతులు తీసుకున్నాడు. మాక్స్వెల్ ఇప్పటివరకు ఆడిన 459 మ్యాచ్‌ల్లో 10 వేలకు పైగా పరుగులు సాధించాడు.

## కోహ్లీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్



ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కెప్టెన్ ఎవరనేది ప్రస్తుతం ప్రధాన చర్చనాంశంగా మారింది. ఫాఫ్ డు ప్లెసిస్ తప్పుకున్న తర్వాత, విరాట్ కోహ్లీ మళ్ళీ కెప్టెన్ అవుతారా అనే ప్రశ్న మొదలైంది. ఆర్‌సీబీ సీఓఓ రాజేష్ మీనన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. కోహ్లీ 143 మ్యాచ్‌లలో ఆర్‌సీబీకి నాయకత్వం వహించాడు, కానీ ట్రోఫీ గెలిపించలేదు. అయితే, అభిమానులు కోహ్లీ రిటర్న్‌ను ఆశిస్తున్నారు. విరాట్ కోహ్లీ మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సారథ్యం వహించగలడా? ఫాఫ్ డు ప్లెసిస్ విడుదలైన తర్వాత నుంచి ఇటువంటి ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు కెప్టెన్ ప్రశ్నపై జట్టు నుంచి ఓ కీలక ప్రకటన వచ్చింది. అదేంటో ఓసారి చూద్దాం.. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ తర్వాత టీం ఇండియా ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించనున్నారు. ఆ తరువాత, భారత ఆటగాళ్ళు ఐపీఎల్ 2025 లో కనిపిస్తారు. ఈ టీ-20 లీగ్ కొత్త సీజన్ మార్చి 21 నుంచి ప్రారంభమవుతుంది. అయితే, ఈ సీజన్ గురించి అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి ఎవరు కెప్టెన్ అవుతారు? ఆర్‌సీబీ కెప్టెన్ పేరు ఇంకా ఖరారు కాలేదు. విరాట్ కోహ్లీ మరోసారి ఆర్‌సీబీ సారథ్యం వహించవచ్చని చాలాసార్లు వార్తలు వచ్చాయి. మరోసారి అలాంటి వార్తలు ఊపందుకుంటున్నాయి. ఈ విషయంపై ఆర్‌సీబీ బృందం నుంచి కీలక ప్రకటన కూడా వచ్చింది. కోహ్లీ మళ్ళీ ఆర్సిబి కెప్టెన్ అవుతాడా? అధికారికంగా ఇంకా ఏమీ చెప్పనప్పటికీ, కోహ్లీ మరోసారి నాయకత్వం వహించగ లడని అభిమానులు నమ్ముతున్నారు. ఫాఫ్ డు ప్లెసిస్ విడుదలైన తర్వాత, తదుపరి కెప్టెన్ పేరు ఇంకా ప్రకటించలేదు. ఇంతలో, ఆర్‌సీబీ కెప్టెన్ ప్రశ్నపై ఆర్‌సీబీ సీఓఓ రాజేష్ మీనన్, 'ప్రస్తుతానికి మేం ఏం నిర్ణయించుకోలేదు' అంటూ చెప్పుకొచ్చాడు. అన్నారు. మా బృందంలో చాలా మంది నాయకులు ఉన్నారు. అలాంటి ఆటగాళ్ళు 4-5గురు ఉన్నారు. ఏమి చేయాలో ఇంకా చర్చ జరగలేదు. మేమంతా ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తాం' అంటూ తెలిపాడు. 143 మ్యాచ్‌ల్లో ఆర్సిబికి నాయకత్వం: ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి విరాట్ కోహ్లీ ఆర్‌సీబీతో అనుబంధం కలిగి ఉన్నాడు. అతను చాలా సంవత్సరాలు ఈ జట్టుకు నాయకత్వం వహించాడు. 2011లో, అతను మొదటిసారి జట్టుకు నాయకత్వం వహించాడు. అయితే, అతను 2013 సంవత్సరంలో పూర్తి సమయం కెప్టెన్ అయ్యాడు. అతను 2021 వరకు నిరంతరం కెప్టెన్‌గా కొనసాగాడు. ఆ తరువాత అతను

## మనోడు మామూలోడు కాదు భయ్యో..

### నెట్ వర్త్, లగ్జరీ కార్ల కలెక్షన్



ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో 37 బంతుల్లో సెంచరీ సాధించి, యువ భారత క్రికెటర్ అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్‌లో విజయాలను సొంతం చేసుకున్నాడు. అతను ఇప్పుడు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు, ఇది అతని అధిక బ్యాంక్ ఖాతా, విలాసవంతమైన కార్ల కలెక్షన్ ద్వారా వ్యక్తమవుతుంది. అభిషేక్ శర్మ తన సామర్థ్యాన్ని దేశీయ క్రికెట్, ఐపీఎల్ లో నిరూపించుకున్నాడు, తద్వారా జాతీయ జట్టు తరపున కూడా విజయాలను సాధించగలిగాడు. 2025 ఐపీఎల్ సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ 14 కోట్ల రూపాయలు చెల్లించి అభిషేక్ శర్మను జట్టులో కొనసాగించింది. ఈ భారీ మొత్తంతో అతని క్రికెట్ ప్రపంచంలో విలువను, అలాగే అతని ప్రతిభను చూపిస్తుంది. ఈ జీతం అతని ఆదాయంలో ఒక ముఖ్యమైన భాగం. ఐపీఎల్ లో సంపాదించడమే కాకుండా, అభిషేక్ శర్మ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల ద్వారా కూడా ఆదాయాన్ని సంపాదించుకుంటాడు. ఈ ఎండార్స్‌మెంట్‌లు అతనికి ఏటా 6-8 లక్షల రూపాయల వరకు ఆదాయం తీసుకొస్తాయి, ఇది అతని ఆర్థిక స్థితిని మరింత బలపరిచింది. అభిషేక్ శర్మ నికర విలువ సుమారు రూ. 12 కోట్లు, అంటే 1.5 మిలియన్‌ల వరకు ఉంటుంది. ఈ సంపద ప్రధానంగా అతని క్రికెట్ కాంట్రాక్టులు, దేశీయ లీగ్‌లలోని ప్రదర్శనల నుండి వచ్చింది. అభిషేక్ శర్మ క్రికెట్ మూలాలున్న కుటుంబం నుండి వచ్చాడు, అతని తండ్రి రాజ్ కుమార్ శర్మ ఒకప్పుడు క్రికెటర్ కానీ ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నారు. అతని తల్లి మంజు శర్మ గృహిణి. అతను తన జీవితాన్ని కోమల్, సానియా శర్మ అనే ఇద్దరు తోబుట్టువులతో పంచుకుంటాడు. అభిషేక్ శర్మకి లగ్జరీ కార్లపై చాలా అభిరుచి ఉంది. అతనికి %దీవీఔ 320ఎ% అనే కారు ఉంది, ఇది పనితీరు, ఇంధన సామర్థ్యం మేళనంగా ప్రసిద్ధి చెందింది. ఈ కారు అతనికి సౌకర్యాన్ని, అద్భుతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్‌లో సాధించిన విజయాలతో పాటు, అతని వ్యక్తిగత జీవితం కూడా ఎంతో ప్రేరణదాయకంగా ఉంటుంది. అతని ప్రదర్శనలు దేశీయ లీగ్‌లలో, ఐపీఎల్ లో ఉన్నప్పటికీ, అతని ఆటకు సంబంధించిన కసి, కృషి, పట్టుదల అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది. జట్టులో ముఖ్య ఆటగాడిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి టీమ్‌లో కొనసాగటం, అతని క్రీడా ప్రతిభను మళ్లీ నిరూపిస్తుంది. అలాగే, వ్యక్తిగత జీవితం, కుటుంబం, స్నేహితులతో గడిపే సమయం కూడా అతనికి ఎంతో ముఖ్యమైనవి. ఈ విధంగా, అభిషేక్ శర్మ తనకంటూ ఒక విజయగాథను రాసుకుంటూ, తన ఆటలోనే కాకుండా, ప్రైవేటు జీవితంలోనూ సమృద్ధిగా ఎదుగుతున్నాడు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# 4 నెలల్లో 3 హిట్లు



కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది. గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్‌లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.బాక్సాఫీస్ దగ్గర రూ.100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.

# అప్సరలా మెరిసిపోతున్న రకుల్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో తెలుగు అభిమానుల మనసు దోచుకున్న ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగింది. ప్రస్తుతం ఈ నటి బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఇక టాలీవుడ్‌లో ఆఫర్స్ లేకపోవడంతో బాలీవుడ్ చెక్కేసిన రకుల్ అక్కడే వరసగా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్న విషయం తెలిసిందే.అంతే కాకుండా బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీ వివాహం చేసుకుంది ఈ బ్యూటీ. ఇక ఈ మధ్య రకుల్ వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారును ఫిదా చేస్తుంది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ చంకీలు ఉన్న క్రీం కలర్ సారీలో మెరిపోయింది. ఈ చీరలో ఈ అమ్మడు అచ్చం అప్సరాలా కనిపిస్తుంది. యితే ఈ ముద్దుగుమ్మ మెరీ హస్బెండ్ మూవీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంత ముద్దుగా ముస్తాబైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రకుల్ ఈ ఫొటోలను తన ఇన్‌స్టాలో షేర్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కాగా, ఆఫొటోస్ పై మీరు ఓ లుక్ వేయండి.



# అబ్బాయిలా మారిపోయిన సమంత



ఏమాయ చేశావే సినిమాతో కుర్రకారు మనసు దోచేసుకున్న ముద్దుగుమ్మ సమంత. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకొని, వరస సినిమాలతో టాలీవుడ్‌నే షేక్ చేసిందని చెప్పవచ్చు. వరసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటూ, టాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. కెరీర్ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలోనే సమంత ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అనారోగ్య సమస్యలతో ఈ బ్యూటీ చాలా రోజుల పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి, రెస్ట్ తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడిప్పుడే ఈ ముద్దుగుమ్మ తన హెల్త్ ప్రాబ్లమ్స్ నుంచి బయటపడి, మళ్లీ సినిమాలపై ఫోకస్ చేసింది. మా ఇంటి బంగారం లాంటి ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉంది. ఇక ఈ మధ్య సమంత నా అభిమానుల కోసం నేను సినిమాలు చేస్తాను. కానీ ఛాలెజింగ్‌గా ఉన్న పాత్రలనే ఎంచుకుంటాను అని తెలిపిన విషయం తెలిసిందే. అయితే తాజాగా సామ్ స్టన్నింగ్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ఈ బ్యూటీ తన ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫొటోల్లో అచ్చం అబ్బాయిలా కనిపిస్తుంది. ఇందులో సమంత చాలా అందంగా ఉంది. దీంతో ఈ ఫొటోలపై పలువురు పలు విధాలుగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరు సూపర్ అంటే మరికొందరు ఈ బ్యూటీ హాలీవుడ్ చెక్కేస్తుంది అందుకే ఇలా రెడీ అయ్యిందని అంటున్నారు.

# ఆ దర్శకుడితో హ్యాట్రిక్ కోసం..



గోపీచంద్ సంపత్ నందిలది సక్సెస్‌ఫుల్ కాంబినేషన్. 'గౌతమ్‌నంద' హిట్ అయ్యాయి. 'గౌతమ్‌నంద' థీమ్ బాగుంటుంది. గోపీచంద్ క్లాసీ లుక్‌లో అలరించాడు. సిటీమార్ కమర్షియల్‌గా మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పుడు వీరిద్దరూ హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధమయ్యారు. గోపీచంద్, సంపత్‌నంది నుంచి ముచ్చటగా మూడో సినిమా రాబోతోంది. దీనికి సంబంధించిన చర్చలు నడుస్తున్నాయి. ప్రస్తుతం సంపత్ నంది శర్వానంద్‌తో ఓ సినిమా తీస్తున్నారు. ఈ నెలలోనే సెట్స్‌పైకి వెళ్తుంది. దీని తరవాత గోపీచంద్ సినిమా పట్టాలెక్కుతుంది. ఈలోగా గోపీచంద్ కూడా ఓ సినిమా పూర్తి చేస్తారు. సినిమా థియేటర్లు ప్రస్తుతం శర్వాతో తీసే సినిమాపై సంపత్ పూర్తి ఫోకస్ తో ఉన్నారు. ఈ సినిమా కోసం నగర శివార్లలో ఓ భారీ సెట్ తీర్చిదిద్దారు. దాదాపు 70 శాతం షూటింగ్ ఈ సెట్లోనే జరుగుతుంది. హీరోయిన్, విలన్ పాత్రల ఎంపిక జరిగింది. త్వరలోనే టైటిల్‌తోపాటుగా మిగిలిన వివరాలు బయటకు వస్తాయి.